ప్రభాకర పరిశోధక మండలి

పరిచురణము. సంఖ్య 8

నాగానందము

(శ్రీహర్ష కృతికి తెనుగు)

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి

శ్రీ దివాకర్ల వేంకటావధాని.

CP

శ్రీ ప్రభాకర పరిశోధక మండలీ
పరిచురణము. సంఖ్య 8

నాగానందము

(శ్రీహర్షకృతికి తెనుఁగు)

D|57.

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి.
శ్రీ దివాకర్ల వేంకటావధాని.

PANCHAYAT SAMITHI OFFICE
PENTAPADU. W.G.DT.

ప్రకాశకులు:
మేనేజరు, మణిమంజరి,
ముక్త్యాల.
1954

ఖమ్మ

వ ర ల క్ష్మీ ము ద్రా ల య ము
వి జ య వా డ

రూ. 2—0—0

తొలిపలుకు

సంస్కృత వాఙ్మయమున నుప్రసిద్ధము లైననాటకములలో నాగానంద మొకటి. దీనిని రచించినవాడు శ్రీహర్షదేవుడు. ఇతడు క్రీ. శ. 7 వ శతాబ్ది పూర్వార్ధమున (606 - 647) హిందూస్థానమును బరిపాలించి యుండెను. ఇతడీ నాగానంద నాటకమునేకాక రత్నావళి, ప్రియదర్శిక యను రెండు నాటిక లనుగూడ రచించెను. ఇవిగాక సుప్రభాస్తోత్రము, అష్టమహాశ్రీ చైత్యస్తోత్రము అను రెండు స్తోత్రములను, ఒక నిఘంటువును గూడ నీతడు రచించినట్లు తెలియవచున్నది. వల్లభదేవుడు సుభాషితావళిలో నీతనిపేర నుదహరించినయొక శ్లోక మీతని నాటకములలో నెచ్చటను గానవచ్చుటలేదు. అది బహుశః స్తోత్రగ్రంథములలోనిదై యుండవచ్చును.

వస్తువిన్యాసమునుబట్టి నాగానందనాటకమును రెండు భాగములుగా విభజింపవచ్చును. ఇందు మొదటిభాగమున మలయవతీజీమూతవాహనుల ప్రణయమును, రెండవభాగమున జీమూతవాహనుని త్యాగమును ప్రాముఖ్యము వహించుచున్నవి. పూర్వార్ధమున శృంగారమును, నుత్తరార్ధమునఁ ద్యాగవీరమును ప్రధానరసములుగా నున్నవి. పూర్వార్ధమునందలి కథారసపోషణమున విశేష మేదియులేదు; ఉత్తరార్ధమునందలి త్యాగవీరము

కరుణరసమిశ్రితమై పఠితలహృదయమును ద్రవీభవింపఁ
జేయుచు నాగానంద నాటకమునకుఁ బ్రపంచనాటకములలో
నున్నత మైనస్థానము కల్పించుచున్నది.

ఉత్తరాభ్యుదయానందలి లోకోత్తర రసపోషణసంవిధానముచే
నాకర్షింపఁబడియే కీ. శే. వేటూరి ప్రభాకరశాస్త్రిగారి
నాగానందనాటకము నాంధ్రీకరింప నారంభించిరి. కాని
యందలి రెండంకములు మాత్రము తెనిఁగించి దివంగతులైరి.
విమర్శనపాటవమునను, ఆంధ్రీకరణనైపుణ్యమునను శ్రీ కాస్త్రి
గారికిఁ గలప్రజ్ఞ యనితరసామాన్యమైనది. వారిచేతనే నాట
కము పూర్తిగాఁ గొనసాగియుండిన చో నిది యాంధ్రీకృత
నాటకముల కెల్ల నొజ్జబంతియై యలరారి యుండెడిది. కాని
యాంధ్రభాష కట్టి యదృష్టము లభింపలేదు. శ్రీ కాస్త్రిగారు
దివంగతు లైనపిమ్మట వారియందలి భక్తిగౌరవములు వేరేప
వారి శిష్యులును, ఉస్మానియా విశ్వవిద్యాలయమున నాంధ్ర
భాషోపన్యాసకులు నైన శ్రీ దివాకర్ల వేంకటావధానిగారు
మిగిలిన భాగమును గూడఁ బూరించి యిచ్చిరి. వారికి మా
కృతజ్ఞతలు.

ఇట్లు,
ప్రకాశకులు.

నాగానందము

ప్రస్తావన

సీ. ధ్యానమగ్న మిషమునఁ దలపోయుచుంటివో?
తరుణి సం కేవతనే దలఁపులోన
కామునమ్ములు సోకి క్రాఁగుచుంటిమి మమ్ము
క్షణము కన్నొనరాదె కనులు విచ్చి
త్రాత వటే నీవు రక్షింప వది యేల
శారుణికుఁడ వౌట కల్లమాట
కటకటా! నీవంటి కటికవాఁ డిల మగ
వాఁడు వేఱొకఁ డుండఁబోఁ డటంచు

నక్కసునఁ ద్రొక్కులాడుచుఁ ద్రొక్కిసపడు
మారవసతుల వెతలెల్ల మంటఁగలయ
బోధి తరుమూలమున సుప్రబోధసరతి
వెలయు బుద్ధుండు మిమ్ము దీవించుఁగాత!

మఱియు,

సీ. ఉరవడించుచు శరంబరిఁబోసి హెగలాగి
చేయాడక నడుంకి చిత్తభవుఁడు
గొప్ప చప్పళ్ళతోఁ దప్పెటల్ సఱచుచు
వెడ వ్రాలుచును మారవీర భటులు
అదరులు బొమముళ్లు నావులింతలు నవ్వు
లఱుచూపుల డొంకు చచ్చరలును
బులకాంకురంబు లుప్పొంగఁగా నొడలెల్ల
వీసరపాటుతో వాసవుండు

నంతలంతలఁ దలవాంచి యఖిలసిద్ధు
లారయుచు నిశ్చలత కబ్ర మంచుచుండ
యోగపీఠిక నెలకొన్న యుజ్జ్వలుండు.
ధ్యాని, మౌనిబుద్ధుఁడు మిమ్మఁ దనుపుఁగాత!

(నాంద్యంతమున)

సూత్రధారుఁడు—అతివిస్తర మెందులకు?
ఈ యింద్రోత్సవమున నానా దిగ్దేశాగతమును
శ్రీహర్షదేవ చక్రవర్తి పాదపద్మోపజీవియునగు
రాజసమూహము సబహుమానముగా నన్నుఁ

బిలిచి యిట్లుచెప్పి యుండెను. "అస్మ త్సాన్నిధ్యము శ్రీహర్ష దేవునిచే నపూర్వానస్తు రచనాలం కృతమును విద్యాధర జాతక ప్రతిసబద్ధము నగు నాగానందమను నాటకము రచింపఁబడెనని మేము కర్ణాకర్ణిగా వినియుంటిమేకాని ప్రయోగింపఁ బడుచుండఁగాఁ జూచి యుండలేదు. అందుచే సకల జన హృదయాహ్లాదకుఁడగు నా మహారాజు నెడఁ గల గౌరవముచేతను, మ మ్మనుగ్రహించు తలంపు చేతను దానిని మీరు యథోచితముగాఁ బ్రదర్శింప వలయు" ననిరి. కావున నిప్పుడు నేపథ్య రచన నొనరించి వారికోరిక నెఱవేర్చెదను. (పరికించి చూచి) సామాజికు లందఱి మనస్సు లాకర్షింపఁ బడిన వని నా నిశ్చయము. ఏలయన,

మ. కవి శ్రీహర్షుఁడు చాల నేర్పరి, గుణ
గ్రాహుల్ సభాస్తారులు,
జవులొల్కన్ భువి బోధిసత్త్వకథ, వి
న్నాణంబు గన్నార మిం
పవు నాట్యంబున నేము, నిం దొకొకఁ్ తే
యభ్యర్థిత ప్రీతికిం

దవు, మదాభాగ్యముసన్ సమ స్తమును సం
దర్భించె సిం కే మనన్.

అందుచే నేనిప్ప డింటికేగి యిల్లాలిని బిల్చి సంగీతక మనుష్ఠించెదను. (పరిక్రమించి నేపథ్యాభిముఖముగాఁ జూచి) ఇదే మాయిల్లు. ప్రవేశించెదను. (ప్రవేశించి)

క. పరిజన బంధు ద్విజహిత
చరితా! మద్భృహా సరోజ చరణ నహాంసీ
పరపురుష శశి సరోజిని
యరుదేఁగదె కలదు కార్యమార్యా! యిటకున్.

నటి—(ప్రవేశించి. కన్నీళ్ళతో) ఇదిగో! మందభాగ్యురాలనైన నేను వచ్చితిని. ఏ నియోగ మనుష్ఠించాలో ఆర్యపుత్రుఁడు సెలవిచ్చుఁ గాక.

సూత్ర—(చూచి) ఆర్యా! నాగానందము నటింపవలసి యుండఁగా నట్లకారణముగా నేడ్చు చుంటి వేమి ?

నటి:—ఆర్య! మీ తండ్రిగారు వార్ధక్యంచే
నిర్వేదంపుట్టగా మీరింక కుటుంబభారం వహించ
డానికి తగుతానని మనసులో ఆలోచించి
ఆర్యురాలితోకూడా తపోవనానికి వెళ్ళిఉండగా
నే నెట్లు వసుండా ఉండగలను?

సూత్ర—(నిర్వేదముతో) ఏమి? నన్ను
విడిచి జనకనీజనకులు తపోవనమున కరిగియుండిరా?
నే నిప్పు డేమి చేయుట యుక్తముగా నుండును.
(ఆలోచించి) గురుచరణ సేవాసుఖము నుజ్జగించి
నేనుమాత్ర మింట నెట్లుండఁగలను?

గీ. తుమ్ముల క్రమంబునందుండి పగఁగివచ్చు
సంపదల నెల్ల నిదె నేను సంత్యజించి
చనెదఁ దలిదండ్రులకుఁ బరిచర్య సలుప
నడవి కల్ల జీమూతవాహనుఁడు పోలె.

నాగానందము

ప్రథమాంకము

[అంత నాయకుఁడు, విదూషకుఁడు-ప్రవేశింతురు]

నాయకుడు—(సనిర్వేదముతో) మిత్రమా! ఆత్రేయ!

చ. వలపుల తోపుచుండు నిలు
వంబడి యుండదు, తప్పి పోప్పులుం
దెలియఁగనీయ. దింద్రియ వి
ధేయము, యీవన. మిట్టి చెట్లచేఁ
తలు గలదయ్య నా కది హీ
తంబ యగున్ గడుభ క్తిఁ దల్లిదం
డ్రులకు సపర్యలన్ నెఱపు
ద్రోవనె నన్నిటు పోవనిచ్చినన్.

విదూషకుఁడు—(రోషముతో) చెలికాడా!
నీ విన్నాళ్ళదాకా ప్రతికియుండి, చనిపోయిన

వాళ్ళతో సమానులైన నీ తలిదండ్రులకోసం వన
వాస దుఃఖాన్నే అనుభవిస్తూ సిర్వేదముతో
ఉంటివాయెను. కనుక ఇప్పుడైనా నామనవి
చిత్తగించు. తొలగిపోయిన గురుచరణ శుశ్రూషా
సిబ్బంధాన్ని తొలగిపోసిచ్చి యిష్టభోగాలతో
రమణీయమైన రాజ్యసుఖాన్ని హాయిగా అనుభ
విస్తువుగాని.

నాయకుడు—మిత్రమా ! మంచిదిగాదోయి
నీ మాట.

పితరుల చెంత వసించు
సుఖం బొదవించునె సింగపుగద్దియ; నా
పితరుల పాదము లొత్తు
సుఖం బొదవించునె మించిన రాజకము
బితరులు తిన్నది గొన్న
సుఖం బొదవించునె భూపతి భోగములున్
బితరుల వీడినవానికి
రాజ్యము సిక్కమ యిక్కటులే కొలుపున్.

విదూ—(ఆత్మగతము) అన్నా ! ఎంతడి!
ఈతడి గురుచరణ శుశ్రూషానురాగము! (యో

చించి) కానీ మళ్ళీయిట్లా మాట్లాడిమాస్తాను.
(ప్రకాశముగ) చెలికాడా! నే నది కేవలం రాజ్య
సుఖాన్ని ఉద్దేశించే చెప్పింది కాదబ్బా! వేరుగా
నీవు చేయవలసిన పని ఇంకా అట్టే ఉన్నది!

నాయ—(చిరునవ్వుతో) మిత్రమా! చేయ
వలసినదెల్ల జేసివేసితినే గదోయీ! చూడు.

ఉ. తీర్చితి న్యాయమార్గ సుగ
తిక్ జగతీ ప్రజ, సజ్జనాళికిం
గూర్చితి సౌఖ్యముల్, నిలుపు
కొంటిని బంధుల నాత్మతుల్యతకే
బేర్చిన రాజ్యకీర్తి యొద
వించితి గల్పక మర్థికోటి కీ
దార్చితి దెల్పు మింకఁ గల
దా కరణీయము నాకు మిత్రమా!

విదూ—మిత్రమా! అత్యంత సాహాసుడు,
మతంగహాతకుడు నీకు విరోధి. వాడు ప్రక్క
పోటుగా ఉన్నంతకాలం ప్రభూనామాశ్వాసము పరి
హస్తానే ఉన్నా, నీవు దగ్గరలేకపోతే రాజ్యం స్థిరంగా
నిలవదని నాకు తోస్తుంది.

నాయ___సీ! మతిమాలినవాడా! ఏమి?
మతంగుడు రాజ్యము హరించునని కొంకుచుంటివా?
విదూ___అవును.

నాయ___అయితే, మరీమేలు! ఇంకేమి?
నా శరీరమూడిగా సర్వమును పశార్థమే నేను
పాటించు చున్నాఁడను. కనుక స్వయముగానే
త్యాగ మేలచేయవైతివందువా? అది నాయనగారి
నిర్బంధమునలన; ఎందుకీరాజ్యపు గొడవనుగూర్చి
యోచనలు! నాయనగారి యానతిచొప్పున నడచు
కొనుట మంచిది. నాయనగారి ట్లాజ్ఞాపించిరి.
"నాయనా! జీమూతవాహనా! పెక్కునాళ్ళ
నుండి వినియోగించుటచే నిక్కడ సమిధలు,
దర్భలు, పుష్పములు, సవ్వారులు కందమూల
ఫలాదులు తగ్గిపోయినవి. కనుక నిక్కడనుండి
మలయపర్వతమున కేగి, అందు నివాసయోగ్య
మగు నాశ్రమపదము నొకదాని గుర్తించుకొని
రమ్ము" అని. కనుక మలయపర్వతమునకే పోవు
దము రమ్ము.

విదూ—సెలవు ప్రకారము.

(ఇద్దరు పరిక్రమింతురు)

విదూ— (ముందుకుఁజూచి) చెలికాడా! చూడు. ఆహా! ఇది మలయమారుతమునుమా! చల్లని మంచిగంధపు తోపులతో మెలగాడుతూ ఉండడంచేత వాటి పరిమళపు గమగమలుకలదై ఒడ్డొఅకపు చటియల దూకుళ్ళనల్ల చెల్లాచెదరుల్లై రేగుతూ సెలయేళ్ళతుంపర్ల మోతచేత చల్లచల్లనై యీ మలయానిలము తొలికూటమికి కలవరించే సెయ్యేరాలి కౌగిలింతలాగ్గా నడక బడలికను తొల గిస్తూ గగ్గురుపాటు కలిగిస్తూ ఉన్నదికదా! నా చెలికానికి—

నాయ—(చూచిలచ్చెరువుతో) అవునోయి, మనము మలయపర్వతమునకు వచ్చివేసితిమి. (అంతటఁ గలయఁజూచి) ఏమి యీ మలయపర్వ తపు రామణీయకము!

సీ. గంధకరుల్ గండ కషణంబుసేయ భ
గ్నములై వలుచు చందనద్రుమములు
స్వాగరవీచికా స్ఫాలనమ్ములచేత
బహ్వారవము లీను గహ్వారములు
సిద్ధవధూసమంచిత పాదలాక్షా ప్తి
నరుణంబులైన ముత్యాలరాలు
జలధితుంపురు లంటి చందనతరు లంటి
తెరలువాతెడు కమ్మతెమ్మెరలును

తే. గీ. గలిగి మలయాచలంబది తలఁపులెల్ల
జూఱఁగొనుచున్న దిడె యొక్క చోత మింపు
దొరకఁ గలదేమొ చెలికాఁడ! తోడఁబుట్ట
ససి, వసింపఁగఁదగిన యాశ్రమపదమ్ము.

విదూ—అలాగే చూదాం—(ముందు నిలచి) రా మఱి నీవు!

నాయ — (కుడికన్నుమరుట సూచించి) ఓహో!

తే. అదరుచున్నది కుడికన్ను మది నెదియును
లాభమునుగూర్చి నాకుఁ దలంపులేదు

రిత్తగానేర వెన్నఁడు ఋషులపలుకు
లిపుడు నా కేమి యిది ఘటియించు నొక్కొ?

విదూ—చెలికాడా! నీ కేదో మేలు దరి దాపు నున్న దని సూచిస్తున్నది.

నాయ—అవును. నీ వన్నట్లే కావలెను.

విదూ—(చూచి) ఓ చెలికాడా! చూచితివా! చూడు! అదిగో, అదితపోవనమువలెనున్నది. జొంపముల సిగసిగలతో సొంపారుతూ దట్టముగా కొన్ని వృక్షవిశేషములు పెరిగున్నవి. హావిర్గంధపు గమగమలుగలిగి హోమధూమములు చెలరేగుతున్నవి. కొదమలేళ్ళ కదుపులు, వెరపులేక హాయిగా శయినించి ఉన్నవి.

నాయ—సరిగా గుర్తించితివి. తపోవనమే యిది.

చ. పలుచఁగఁ జెటపటలొలు
వంబడె నర్మిలి వలఁ-లార్థమై

తెలి సైలయేటఁ దోఁచుఁ గడుఁ
దేటఁ గమండలు ఖండముల్ వటుల్
తోలచిన వెందు గస్పడెడుఁ
ద్రుంగిన మాంజులు మేఖలల్ బడిన్
జీలుకలు నిత్యముఁ బినుట
చేఁ బఠియించెడు సామపాఠముల్.

కనుక ప్రవేశించి చూతమురమ్మా.

(ఇద్దఱు ప్రవేశము నటింతురు.)

నాయ— (ఆశ్చర్యముతో చూచి) హాయి!
హాయి గదోయి! సంతోషముతో మునిజనులు
సందిగ్ధములైన వేదవాక్యములఁజర్చించుచున్నారు.
అధ్యయనము చేయు వటువ్రులును పచ్చిగానున్న
సమిధలు విఱుచుచున్నారు – మునికన్నెలు గున్న
చెట్ల గుదుళ్ళలో నీరు సించుచున్నారు. ఈ తపో
వన మెంత ప్రశాంతరమణీయముగ నున్నది.

మ. అలరన్ స్వాగతవాక్యముల్ పలుకుచు
న్నుల్లయ్యె భృంగ ధ్వనిఁ
దలతో ప్రొక్కుచు నున్న యల్లసఁగె బం
ధన్ వాల్లు నగ్రంబులున్

నలి నర్ఘ్యం బిడుచున్నటుల్ పాలిచే జేం
తన్ రాలు పుష్పంబులున్
గలయన్ నేర్చిన వేమొ యిందతిథిస
త్కారంబు వృక్షంబులుక.

కాబట్టి యిది నివాసయోగ్యమగు తపోవన మని తలఁతును. ఇక్కడనుంటిమా మనకుఁ జాల హాయిగా నుండును.

విదూ—(ఇటునటుఁజూచి) చెలికాడా! ఇల్లి దిగో! లేళ్ళివి మెడ లరమలపి అరమేసిన దర్భపిల్లల్ జారి పడిపోతున్న నోళ్లు మెదల్పక ఒక్క చెవి నాకళింపుమీఁద నిక్కఁబెట్టుకొని, హాయిలై కళ్ళు మూసుకొని ఏదో వింటూన్నట్లు కనపడుతున్నది.

నాయ—(చెవియొగ్గి) మిత్రమా! సరిగా గుర్తించితివి. ఔనుసుమా!

సీ. రొమ్మ్ల మూర్ధమ్మ్ల కంఠమ్మ్లను నెలవులు
మీఱకుండఁగ మంద్రతారమధ్య
మ స్వరంబులు సక్రమంబులై గమకంపు
సొంపుతోఁ నున్నవి జుమ్మ్ల మనుచుఁ

దుమ్మెదమ్రోఁత చందమ్మునఁ దంత్రులు
మ్రోయవీణియ శ్రుతి లీయమందె
జలిబిలిపలుకులు తెలివిడి వినఁయ్యె
గేయ మయ్యది దాని హాయివలన

తే. గీ. లేళ్ళవిగో! చూడు చెలికాఁడ లేత గరిక
పిడుచ లగమేసినవికూడ విడిచి నోళ్ళఁ
గలుగు నమలుడు సద్దులు కట్టిపెట్టి
యొడళ్ళు లఁకి సిక్కఁ నదె వినుచున్న వహహా!

విదూ—చెలికాఁడా! ఎవరో యీతపోవనంలో పాడుతున్నారు. లేతవ్రేళ్ళమీటులను అంత గట్టిగా కాకుండ తీగలు మ్రోగుచున్నవి. కాకలీప్రధాన మయిన గానము కాబోలును. (వ్రేలితో ముందుకు సర్దేశించుచు) ఇదిగో! ఈ దేవాలయమున దేవతా రాధనలో నదె యొకదివ్యాంగన వీణావాద్యోపచా రము సలుపుచున్నది.

విదూ—చెలికాఁడా! రా! మనంకూడ ఈ దేవాలయాన్ని చూతాము.

నాయ—మిత్రమా! మంచిమాటఁ దేవతా వందనము కావింపవలసినదేకదా!

(చేరఁబోవుచు తటాలున నిలిచి) మిత్రమా! ఒకవేళ మనకుఁ జూడఁదగనిది కావచ్చును ఈస్త్రీజనము. కావున మన మీ చీఁకటి చెట్ల గుబురుచాటున నాగి దేవతాదర్శనావసరము ప్రతీక్షింతము. (అట్లు చేయుదురు.)

(అంత నేలఁగూర్చుండి వీణ వాయించుచున్న మలయవతియుఁ, జేటియుఁ బ్రవేశింతురు.)

నాయిక—(పాడును)

(ద్విపద)

ఆగఁబూచిన తమ్మినాయకరు పుష్పాళ్ళ
గౌరవర్ణము మేనఁ గలదేవి గౌరి!
మముఁ గన్నతల్లి యుష్మత్ ప్రసాదమున
సమకూర్చుఁగాక నా సమభివాంఛితము.

నాయకుడు—(ఫాటవిని) మిత్రమా! ఏమి పాట! ఏమి వాయింపు! బలే!

పదివిధములగల వ్యంజన ధాతులు
స్పష్టముగాఁ గూర్తింపఁదగెఁ
విదితపడెఁ ద్రుత మధ్యమ లంబిత
భేదములొప్పగ మూఁడు లయఁ
గదిరెసమాద్యములైన యతుల్
సరిగాఁ ద్రివిధంబులు సక్రమతఁ
బొదలెను జక్కఁగ దత్వముఖంబులు
ముత్తెఱఁగుల్ గల వాద్యవిధుల్.

చేటి—(చనవుతో) భర్తృదారికా! చాల సేపట్నుంచి వాయిస్తున్నావాయెను. నీ చిగురు వేళ్ళకు నొప్పి యెత్తడంలేదా?

నాయిక—ఓసి-చతురికా! గౌరీదేవి ముందర వీణ వాయిస్తున్నానుకదా ఎందుకు నొప్పి కలుగు తుందే నాచేతి చిగుళ్ళకు?

చేటి—భర్తృదారికా! ఎట్టి సర్దయుగాలమా యఁ అన్నవారు! ఈమె ముందర ఎంత వీణ వాయించీ ఏమి లాభమమ్మా! కన్నెపడుచు లెవరికో తరంగాలన్ని కటికి సయమూలు, ఉపోష్యాలూ

ఉంటూ ఇన్నాళ్ళారాధిస్తివి. అయినా యింకా ప్రసాదం అనుగ్రహించదాయెను.

విదూ—చెలికాడా! కన్యక అట్లాయి ఈమె! కనుక చూడవచ్చుగా మనం?

నాయ—తప్పేమి? కన్యకలను జూచుట దోషముగాదు. కాని, ఒకవేళ మనలనుజూచి పసి తనముగనుక సిగ్గునను, భయమునను వెంటనే వెడలిపోయినను బోగలదు. కనుక నీ చీకటిచెట్ల మఱుగున నాగియే చూతము.

(ఇద్దఱు అట్లు నాత్రును)

విదూ—చెలికాడా! చూడు! చూడు! అబ్బ! అబ్బురము! ఈవిడ వీణవాయించే విన్నాణంచేత చెవులకే చవులొలికించడంగాదు. ఈ విన్నాణానికి తోడయిన చక్కదనంతో కళ్ళకుగూడా కడు వేడుక కూరుస్తున్నది. ఈవిడ ఎవరై వుంటుంది? దేవకన్యకా! లేక నాగకన్యకా! కాక సిద్ధకన్యకా! ఇక తప్పితే విద్యాధరకన్యకా!

నాయ—(ఆసతో జూచుచు) మిత్రమా! అది యే జాతి కన్యకయో నే నెఱుంగనుగాని, అయితే యిదిమాత్రము చెప్పగలను.

ఉ. శ్లోకధరభేది వేగనులు
శ్లాఘ్యము లచ్చర యేసి, నాగబిం
బాధరయేసి దీని మొగ
మార్చు రసాతల మింపు హీనమ-
గాథను సిద్ధియైనఁ త్రిజ
గత్ ప్రధితంబగు సిద్ధజాతి, వి
ద్యాధరయే సఁకేమి ఫలితంబ మ
దన్వయ భాగ్యవల్లికిఁ.*

విదూ— (నాయకుని జూచి సంతసముతో) (స్వగతము) అబ్బ! ఎన్నాళ్ళకుచిక్కాడు! ఈతడు కామిడికంటికి. (తన్నుఁజూచుకొని ఆగగింపు నభిన

---

*సురపతి వేయు గన్నులకుఁ
జూఅ సురాంగనయేసి, నాగసుం
దరి యయినఁ రసాతలము
నన్ నెలలేవడి దీసి మోముచే
నఱునను, జగత్ ప్రసిద్ధపరు
లౌదురు సిద్ధులు సిద్ధకాంతయేఁ
గరిమము మాదుజాతి కధి
కంబగు మత్కుల జాతయైనచోన్.

యిస్తా) కాదు, కాదు, అసలయిన బ్రాహ్మడ్ని నాకే చిక్కాడు.

చేటి—(చెలిమితో) భర్తృదారికా! ఎందు కమ్మా! యిప్పుడింకాను. ఎంతకూ సంతోషించనీ. కసికర మెరుగనీ, ఈ అమ్మనారిముందర వాయిం చడం! (వీణను పట్టిలాగును)

నాయిక—(కోపముతో)ఆఁ! ఆఁ! ఒసే! గారీ అమ్మనారిని ఆక్షేపిస్తావటే! తప్పా! తప్పా! ఇప్పా డేనే ఆమె ప్రసాదం నాకు లభించింది.

చేటి—(సంతోషముతో) భర్తృదారికా! అయితే చెప్పనమ్మా, ఎటువంటిదో ఆప్రసాదము!

నాయిక—ఒసేవు! ఇప్పుడు కలలో వీణ వాయిస్తూ ఉండగా గౌరీ అమ్మనా రిట్లాజ్ఞ విచ్చారు. "అమ్మా! వీణవాయించడంలో నీకున్న విన్నాణాసకీ, మరిన్న అబలలకు అనుష్ఠించ శక్యం గాసిదిగా నామీద నీకున్న భక్తికీ, చాల సంతో షించాను. కనుక నిద్యాధరచక్రవర్తి దరిదాపునకే నిన్ను చెట్టపట్టగలదు" అని.

చేటి—(హర్షముతో) భర్తృదారికా! అలాగైతే అది కల అసి ఎందుకంటావు? అమ్మవారు నీకు హృదయమున నున్నట్లుగా చేసిన వరప్రదానముగదా అది.

విదూ—చెలికాడా! అనసరముగదా మనకిచి దేవి దర్శనానికి. రా! చేరబోదము.

నాయ—రానోయి; నేను రాను.

(విదూ—ఒల్లకున్నను నాయకుని బలవంతముగా ఈడ్చుకొని పోవును. ఇద్దరు దేవాలయమున ప్రవేశింతురు)

విదూ—(చేరబోయి) అమ్మా! నీకు శుభమగుగాక! చతురిక సత్యమే పలికిందమ్మా! అమ్మవారు నీకు చేసిన వరప్రసాదమేనమ్మా ఇది.

నాయిక—(నెఱపుతో లేచి, నాయకు నుద్దేశించి యపవారించి) ఓసి! ఈయన ఎవరే?

చేటి—(నాయకునిఁ దిలకించి యపవారించి) ఎక్కడా పోలికలేని ఈ చక్కదనాన్ని బట్టి చూడగ అమ్మవారు ప్రసాదించిన వరుడీతడేయని తోస్తున్నది.

(నాయిక సిగ్గుతో, వేడుకతో గూడ నాయకుని జూచును.)

నాయ—

చ. జళుకు వెడంద కన్నుగవ
సొరుగ జెన్నగు చిన్నదాన! యూ
ర్పులవలన వడంకె నిదె
పో! ఘనపీనముర:ప్రదేశమో
చెల! యిటు లింతగా దపము
చేతనె వాడిన లేత మేనికో
కలవరపాటుతో మరియు
గష్టముగూర్చెద వింత యేటికో.

నాయిక—(అపవారించి) ఒసే! చాలా గుబులుగావుంది. ఈయన సమ్ముఖాన నిలవలేనే నేను. (నాయకుని సిగ్గుతో ఓరగా జూచుచు మొగము కొంచెము పెడత్రిప్పి నిలుచును)

చేటి—భర్తృదారికా! ఏమిది?

నాయిక—ఒసే! ఈయన కింత దగ్గరగా నే నిలువలేనే! అవతలకు పోదాం రా. (పోబోవును)

విదూ—ఓయి మిత్రమా! ఈమె భయపడు తోంది. నేను చదువుకునేనాళ్ళలో చదువునువలె ఈమెనుకాస్సేపు ఆపుతాను, తప్పులిసోకుండా.(విమర్శించి) ఏమమ్మా! మీ తపోవనంలో ఇదే ఆచారమా ఏమిటి? అతిథివస్తే నోటిమాటతోనైన ఆదరించకుండా పోవడమా?

చేటి—(నాయకునుజూచి; స్వగతము) ఈమె చూపు అటుకేసి వలపు గొన్నట్లున్నది. మంచిదే. పలకరించి చూస్తాను. ((ప్రకాశము) సెలపిచ్చారు అయ్యవారు. భర్తృదారికా! అతిథిగా వచ్చిన వారికింత మరియాద జరపాలెగదా! ఎంచేతనమ్మా ఈ మహానుభావునిజూచి దిగాలుపడి ఊగుకుంటావు? అయితే నీవుండు. నేను తగిన మరియాద జరుపుతాను. అయ్యా! విజయం చెయ్యండి. మానుబాగులు! ఇదిగో ఈఆసనంమీద కూర్చొని యీపట్టును శోభాయమానం చెయ్యండయ్యా!

విదూ—చెలికాడా! ఈ చతురిక శుభము పలుకుతోంది. కాస్సేపుకూర్చుండి విశ్రమింతాము. నాయ—మంచిది. (కూర్చుండును)

నాయిక—(చేటి నుద్దేశించి) ఓసి కొంచె చానా! అట్లాచేయకుమా! ఎవరైనా తాపసులు చూచి నన్ను అవినయాంగలదానగా అనుకుంటారు సుమా!

(అంతఁ దాపసుఁడు ప్రవేశించును)

తాపసుఁడు—కులపతులు కౌశికులవా రిట్లా జ్ఞాపించిరి. ఏమంటే, 'నాయనా! శాండిల్యా! తండ్రిగారి యానతిచొప్పున సిద్ధయువరాజు మిత్రావసువు ఈమలయపర్వతమందే ఎక్కడనో విద్యాధరులకు భవిష్యచ్చక్రవర్తియగు కుమార జీమూతవాహనుఁడున్నాఁడని విని, యాతనిఁ దన తోఁబుట్టువయిన మలయవతికి వరార్థమై పెండ్లిచూపు చూడఁబోయెను. అతనికోస మెదురుచూచుచుంటినా ఒకవేళ సంధ్యాహ్నసమయము దాఁటిపోయినను బోవచ్చును. కనుక ఆవేఁను పిలుచుకొనిరా" అని. కనుక గౌరీగృహమున కరిగి మలయవతినిఁ తోడఁ బిలుచుకొనివెళ్ళెదను. (పరిక్రమించి, భూమిని గుర్తుచూచి, వింతతో) అన్నా! భూమి గదరిన యీ వేలను స్పష్టముగానున్న

యసుగులజాడ యెవ్వరిదిగ చక్రవర్తి చిహ్నములు (చక్రరేఖలు) గానవచ్చుచున్నవే. (ఎదుర జీమూత వాహనుని నిరూపించి) సందేహమెందుకు? ఈ మహాపురుషునిదే; ఇంక నేమన,

మ. పొలుపారెం దలపాగ శీర్ష ముపయిన్
భ్రూమధ్య మందూర్ణ ముల్
జెలఁగెన్, గన్నులు తమ్మిరేకు లనఁ బొ
ల్చెన్. మోమ్ము సింగమ్ము నా
నలరెన్, జక్రము లంఘ్రులందుఁ
గల వాహా యీతఁడీ భాగ్యచి
హ్నాల విద్యాధర చక్రవర్తి పదము.

ఇంక సందేహింపఁ బనిలేదు. స్పష్టముగా నీతఁడు జీమూతవాహనుఁడే కావలెను. (మలయవతిని నిరూపించి) అన్నా! ఇదిగో యిక్కడనే రాచకన్నె గూడ నున్నది. (ఇద్దఱనుజూచి) పరస్పరము అనురూపముగానున్న యీ యిద్దఱను జతగూర్చె నా దైవము, ఇన్నాళ్లకు మంచిపని చేసినవాడగును. (చేరఁబోయి నాయకు నుద్దేశించి) అయ్యా! శుభమస్తు.

నాయకుఁడు—స్వామీ! జీమూతవాహను డను నేను. అభివాదనము చేయుచున్నాను. (ఆయన లేవఁబోవును)

తాపసుఁడు—వలదు. లేవవలదు. "సర్వస్వా భ్యాగతో గురుః" అన గదా! మీరే మాకుఁ బూజ్యులు. కనుక సుఖముగాఁ గూర్చుండుఁడు.

నాయిక—అయ్యా! మ్రొక్కుతున్నాను.

తాపసుఁడు—బిడ్డా! భర్తను, అనురూపుసఁ బడయుదువుగాక! రాజపుత్రీ! కులపతులు కౌశి కులవారు "మాధ్యందినసవనవేళ దాటిపోవు చున్నది గనుక వడిగా రమ్మ"నుచున్నారు.

మలయ—గురువులవారి సెలవైనట్లే వస్తు న్నాను (లేచి నిట్టూర్చి, స్వగతము)

పద్యము

గురువచన మొక్కఁబెడ గుంజుతున్నది నన్ను
ప్రియదగ్ని నేచ్చ వొకపెడ గుంజుతోంది
వెఱలఁదోఁచదు, వెడలకుడుగఁదోఁచదు మన
స్సుయ్యాలవలె నాకు ఊగాడుతోంది.

(లజ్జతోను, అనురాగముతోను నాయకునిఁ బెడ
ముగలి చూచుకొనుచు, తాపసునతో నాయిక,
చేటి నిష్క్రమింతురు.)

నాయ.—(ఉత్కంఠతో, నిట్టూర్చి వెళ్ళిపోవు
చున్న నాయికను జూచుచు)

తే. పిఱుదు పెక్కువఁ దొట్టిల్లు చిఱునడకల
నవ్వలికి నేఁగుచున్న దీ పువ్వుఁబోణి
అవ్వ, నయినఁ నేమి నా హృదయంబునండె
తప్పిపోకుండఁ దనదు పదంబు నిలిపె.

విదూ.—చూడవలసినదేదో చూడడమైంది.
కానీ యిప్పుడు మండుచొండదెబ్బకు ఇబ్బడి అయి
నట్లుంది నా ఆకలిమంట, గబగబ మండుతోంది
కనుక ఇక నిష్క్రమింతాము. నిష్క్రమిస్తిమా
నేడు మునిజనములకు అతిథినయి వారిచ్చిన కంద
మూలఫలాదులతోనయినా యింత కడుపుమంట
చల్లార్చుకొని ప్రాణాలు నిలుపుకొంటాను.

నాయ.—(మోఁదికిచూచి) అన్నా! భగవం
తుడు సహస్రపాదుఁడు ఆకాశమునడిమికి సూటిగా
నడునెత్తిమోఁదికి ఏచ్చియున్నాఁడు.

సీ. ఎండ వేడిమి సహాయింపఁజాలక మంచి
గందంపుఁజెట్ల ప్రకాండములను
రాసి, తద్రసము జారగనంటి చలితోలి
పూఁతగండములందుఁ బొదలనార్ద్ర
మగుమొగమ్మునఁ గర్ణయుగతాళవృంతమ్ము
లార్చి చల్లనిగాలి కూర్చుకొనుచు
మ్రుచ్చటకొమ్మునంబోలెఁ దుండమున మ్రై
నెరయశీకరములు సించుకొనుచు

గీ. మదపుటేసిక రాగున్న యదిగొ చూడు
వాడువాఁడెను స్వల్పకావసిజ మట్లు
మట్టమధ్యాహ్న మిపుడు సంప్రాప్తమయ్యె
నేఁగవలె వేగ మన మింక రాఁగదయ్య.

(నిష్క్రమించిరి)

నా గా న ం ద ము

ద్వి తీ య ా ం క ము

(అంతట చేటి ప్రవేశించును)

చేటి—నులయనతమ్మగారు నా కీలా గాన తిచ్చారు. "ఒశ్శే! మనోహరికా! మాఅన్నయ్యగారు మిత్రావసువుగారింతకింకాజాగుచేస్తున్నారె. కనుక నీవు వడిగావెళ్లి తెలుసుకొనిరా. వారు వచ్చినార్రో లేదోనూ" అని. వారి ఆనతి నెరవేరుస్తాను. (పరికించి తొరకేసి చూచి) ఎవర్రె ఈమె! వడివడిగా ఇటుకేసేవస్తున్నది. (ఆరచూచి) ఓహో! చతురికా యేమిటి!

(అంతట రెండవ చేటి ప్రవేశించును)

ప్రథమ—(చేరనరిగి) ఒలే! చతురికా! అదే మిటే, నన్నట్లా కేటాయించి నీ వొక్కర్తె వే బుడ బుడా గడచిపోతున్నా వెక్కడికే?

రెండవది—(సమీపించి) ఒలే! మనోహరికా! మలయవతమ్మగారు నాకీలాగు సెలవిచ్చినారు. "అమ్మా! చతురికా! పూలకోత బడలికచేత నావా ళ్ళంతా కీళ్ళు గీళ్ళు విరగొట్టినట్లున్నది. మబ్బు విడిచిన యెండలాగు కమ్ముకొనివున్న సంతాపం నన్ను చాలా కాల్చివేస్తున్నది. ఇందుకు నీవువెళ్ళి పిలకల మొవ్వుటాకు కప్పితోవున్న మోకగందపుతీగ లింటిలో చలువరాతిఅరుగు చక్కబఱిచిరమ్మా" అని. వారు సెలవిచ్చిందంతా ససిపరచడమైనది. ఈ సంగతి ఇమగో అమ్మగారికి మనవిచేయడానికి వెళ్తున్నాను.

ప్రథమ—అయితే వడిగావెళ్ళివిన్నవించుకో. ఆమెగారికక్కడికి విజయంచేస్తే తాపంఉపశమిస్తుంది.

ద్వితీయ—(నవ్వి-స్వగతము) ఆమెగారి సంతాప మది యీలాంటివాటితో చల్లారేదిగాదులే! వింతలూ వేడుకలూ గొల్పే మంచిగంధపుతీగయిల్లు చొచ్చిచూస్తే ఆమెగారి సంతాపం మరింత అధికమౌతుందేమో అనుకొంటాను. (ప్రకాశము) ఇక

నేనూవెళ్ళి చలువరాయరుగు చక్కచేశానని
అమ్మాయిగారికి మనవి చేసుకొంటాను.

(ఇది ప్రవేశకము)

(ఉత్కంఠితురాలై మలయవతి, చేటిక ప్రవేశింతురు) మలయవతి (నిశ్వసించి. తనలో) ఓందమా! అప్పుడాలాగు సిగ్గుతో ఆపురుషుడిదగ్గిర్నుండినన్ను ముఖంతప్పించి, నీవయితే అక్కడే అత్తుకుకూర్చుంటివే! అన్నా! నామంచేనాది అనే నీ తీరు. (ప్రకాశముగ) అమ్మా! చతురికా! అమ్మవారిగుడియెక్కడో చూపించవే.

చేటి—అమ్మాయిగారు! గందపుతీగలింటికి కాదండీ బయలుదేరిందీ?

నాయిక—(సిగ్గుతో) అమ్మా! మంచిదైంది. జ్ఞాపకపరిచావు. సరే, రా. అక్కడికే వెళ్ళుదాము.

చేటి—దయచేయండి, దయచేయండి అమ్మగారు.

(చతురిక, ఆలతాగృహముగూర్చియే పోవును)

నాయిక—(తప్పిదారిని బట్టును)

చేటి—(వెనుకకు జూచి, కలకతో దనలో) అన్నా! ఈమెగారికి మనసు మనసులో లేదు. ఆ అమ్మవారి గుడికేసే వెడుతున్నా రేమిటో? ((ప్రకాశ ముగ) అమ్మాయిగారూ! ఇదిగో! ఇటుగాదటండీ మంచిగందపుతీగలిల్లు! ఇట్టా వేంచేయండమ్మా.

నాయిక—(వెడనవ్వుతోనల్లెచేయుచున్నది)

చేటి—ఇదిగో! మంచిగందపు తీగలిల్లు. లోప లికివెళ్ళి చలువరాతి యరుగుమీద ఒళ్ళువాల్చి అలుపు తీర్చుకోండమ్మా.

(ఇద్దఱును గూర్చుందురు)

నాయిక—(సిగ్గుపడి తనలో) ఓ పూవింటి దేవరా! ఎవరిరూపు సొగసు సిన్ను ఓడగొట్టిందో వారిని నీవేమి చేయలేకపోతివి. ఏ అపరాధమూ యెఱుగని నన్ను అబలనుగాజేసి ప్రహరిస్తున్నావు! సిగ్గుపడవూ? (తన్ను తాను చూచుకొని-మదనావస్థను నటించుచు, ((ప్రకాశముగ) అమ్మా! ఎందుచేతనే! చిగురుగుబుళులు చిక్కగా కమ్మికొని సూర్యకిరణా లను జొరనీయకున్నా మంచిగందపు తీగలిల్లు నా వడదెబ్బ నొవ్వును తొలగించలేకుండావుండే.

చేటి—(నవ్వుచు) నాకు తెలుసు ఈ సంతాప కారణం ఏవిటో. ఏంలాభం? నేను చెప్పితే మీరు ఒప్పుకోరు. మీరలా తలవటం లేదుగా.

నాయిక—(ఆత్మగతము) ఏమి! నాగుట్టు కసి పెట్టిందా యేమిటిది? అయినా అడిగి చూస్తాను. (ప్రకాశముగ) అమ్మా! ఏమిటిది? ఏమిటే ఆబప్పు కోందీ? ఏమిటే నీకు తెలిసిందీ? చెప్పు చూదాము ఆ కారణ మేమిటో?

చేటి—అదుగోనమ్మా! నీ మనసులోని పర సిది.

నాయిక—(సంభ్రమముగా రెండు మూడడు గులు నడచి) ఏరీ! ఏరీ! వా రెక్కడ?

చేటి—(లేచి నవ్వుతో) అమ్మాయిగారూ! వారంటున్నా రేమిటండీ! ఎవరండీ వారు?

నాయిక—(సిగ్గుతో గూర్చుండి తలవంచు కొనును)

చేటి—అమ్మాయిగారూ! ఇదేనమ్మా నే నెక్కడ చెప్పదలచుకొంది. నీ మనసులో గుదురు

కొన్న వరస్వరూపాన్నే యీ అమ్మావారు మీకు స్వప్నంలో అనుగ్రహించారండీ. ఆ వరస్వరూపమే తరువాత పువ్వుటమ్మలు విడిచివచ్చిన మదనుడి లాగ అమ్మాయిగారికి అగపడడమూ జరిగింది. అదే యీ సంతాపానికి కారణం. దానిచేతనే సయానా చలువలుగురిసే యీ మంచిగంధపు తీగ లిల్లు మీసంతాపదుఃఖాన్ని చల్లార్చలేకపోతున్నది.

నాయిక—(చతురిక ముంగురులను మీటుచు) అమ్మా! చతురికవు గావటే నీవు. నీదగ్గిర యింకా దాచే దేమిటి? కసక చెప్పేస్తాను.

చేటి—అమ్మాయి గారూ! ఇప్పుడే చెప్పాను కదూ: ఎందుకమ్మా వందమాటలు? సంభ్రమమూ వద్దు—కామ సంతాపమూవద్దు. నేను చతురికనే అయితే వారుకూడా అమ్మాయిగారిని చూడకుండా క్షణమాత్రమైనా ఇతరవిధంగా సంతోషం పొంద లేరు. ఇదికూడా నేను పరిశీలించిందే.

నాయిక—అమ్మా! మనకంతటి అదృష్టం కూడానలే!

చేటి—అమ్మాయి గారండి! అట్లా అనకండి. నారాయణమూర్తి రొమ్మున్నైన లక్ష్మిఅమ్మవారిని సెలుపుకొనక ఊబుసు పుచ్చుకొంటారా?

నాయిక—తనవాళ్ళు తనకు మంచినేగాక మఱొకటి మాటాడుతారటే! చెలీ! అందుచేతకూడా సంతాపం నన్నధికంగా బాధిస్తుందే. ఏమంటే ఆ మహానుభావుల్ని నేను మాట మాత్రానైనా సన్మానించక పోతిని. మర్యాద మన్ననల నెఱుగని పెడసరపు దాన్నిగా నన్ను చూచుకోగలరు (అని కన్నీరు గార్చును)

చేటి—అమ్మాయిగారూ! కన్నీరు తెచ్చుకోకండి. అవును ఎట్లు కన్నీరు తెచ్చుకోకుండా ఉంటారు? ఈమెను హృదయసంతాపం ఎంతో అధికంగా బాధిస్తున్నది. అందుచేత నేనిప్పుడేమి చేసేది? మంచిగంధపు చిగురాకుల రస మీమె గుండెను రాస్తాను (లేచి గంధపుజిగురాకు తీసి, పిండి, రసము హృదయమునకు రాయును) అమ్మాయిగారూ! కన్నీరు తెచ్చుకోకండని చెబుతున్నానుగదా! స్తనవర్తుల దత్తమైన ఈచందనపు

చిగురాకుల రసం ఎడతెఱిపి లేకుండా కారేకన్నీటి చుక్కలచే వెచ్చనై మీహృదయ సంతాపాన్ని పోగొట్టజాలనిదౌతుంది. (అటియాకు తెచ్చి విసరును.)

నాయి—(చేతితో నామెను నివారించును) చెలీ. విసరకే ఈ అరటాకుల గాలి చాలా వెచ్చగా ఉన్నది.

చేటి—అమ్మాయిగారూ! దీనియందు దోషమెన్న బోకండి.

దట్టమౌ లేత గందపు చివుళ్ళను గూడి
అతి చల్లనైన ఈఅరటి ఆకులగాలి
నిరతమ్ము వెడలించు నిట్టూర్పు గములచే
ఎవ్వరూకాదు మీరే వెచ్చ చేసేరు.

నాయి—(కన్నీళ్ళతో) ఈసంతాపం చల్లారే ఉపాయమేమైనా ఉన్నదా?

చేటి—అమ్మాయిగారూ! లేకేమి, వారే ఇచ్చటికి వచ్చినచ్చిరి.

ద్వితీయాంకము

(అంతట నాయకుఁడును, విదూషకుఁడును ప్రవేశింతురు.)

నాయకుఁడు—

ఉ. జింకలతోళ్ళు వ్యాఘ్రమపుఁ జెట్టుల వేల్చఁగఁ గట్టిరేమొ యన్
శంక జనింప నల్ల తెల చాయలచూడుకల మోమున తిప్పి నా
వంక వెలార్చి యేసె నల వామవిలోచన మాని మోహనే
యింక రుషాంక! యేమిటికి నేసెదవో సుమబాణముల్ వృథా.

విదూ—మిత్రుడా! నీ వీనాస్యమంతా ఏమై పోయింది?

నాయ—వయస్యుఁడా! నిజముగా నేను ధీరుఁడనే కదా!

ఉ. రాచితి నచ్చు వెన్నెలల రాత్రుల మాలతి పూల వాసనల్

తోచెడు సంజ తెమ్మెరలఁ
బ్రొద్దొక్కనఁగల్గితిఁ గల్వలోర్చి మూ
చుచితి గంముఁ దుమ్మెరల
ఝంకృతి వింటిఁ గోలంకులందు న
న్నో చెలికాఁడ! యేటికనె -
దోయి! అధరుఁడ వంచు నోగుగా!

(ఆలోచించి) లేదా మిత్రుఁడు లెస్సగా వచించినాఁడు. నిజముగానే నధీరుఁడనే వ్రాయసి

గీ. అంగనాహృదయుఁడన్నై యనంగుఁ డేయు
పువ్వుఁదూపులకే బిట్టు పొగులుచుంటి
సట్టివాఁడన్నై యుండి నీ యెట్టయెదుట
నెట్టు ధీరుండ నని వచియింపఁ గలను?

విదూషక—(తనలో) ఈవిధంగా అధీరత్వం ఒప్పుకుంటూ ఇతఁ డధికమైన హృదయావేగం వెల్లడించాఁడు. ఇప్పు డిందుండి ఇతణ్ణి మరలించడ మేలాగు. (ప్రకాశముగా) మిత్రమా! ఈనాఁడు గురుజనుల శుశ్రూష ఇంత వేగంగా ముగించి వచ్చావెందుకు?

నాయ__మిత్రమా! నీపర్శ్న మికిర్-లి యుచి తముగానున్నది. ఇతరుల కెవ్వరికిది చెప్పఁదగినది? ఈ నాఁడిట్లు కలగంటిని-ఆ ప్రియురాలు (వేలితోఁ జూపుచు) ఈ చందనలతా గృహమునఁ జంద్ర కాంతమణి శిలపైఁ గూర్చుండి (పణయ కోపముచే సన్నేదో యుపాలంభించుచున్న ట్లేఁజ్చు నాచేఁ జూడఁ బడినది. అందుచే స్వప్నానుభూతమైన ప్రియాసమాగమముచే రమణీయమైన యీ చోటనే దినశేషమునఁ గడపఁ గోరుచున్నాను. కావున రమ్ము వెళ్ళుదము.

విదూ__రా! రా! (ఇరువురును బరిక్రమిం తురు.)

చేటి__(వివియొగ్గి ససంభ్రమముగా) అమ్మా యిగారూ! అడుగులు చప్పుడులా వినబడుతోంది.

నాయిక__(సంభ్రమముతోఁ దన్నుఁ జూచు కొనుచు) ఇట్టి నా ఆకారం చూచి ఎవ్వరూ నా హృదయం శంకించకుందురు గాక! అందుచే లే. ఈ ఎత్తి అశోకపు చెట్టుచాటున ఉండి ఈయన ఎవ్వరో చూదాము.

చేటి—ఇదే చందనలతాగృహం. ప్రవేశిద్దాం రండి!

(నాట్యముతో ప్రవేశింతురు)

నాయక—(చూచి)

గీ. చందనలతాగృహం బిది చంద్రకాంత
శిలలు దాపినదయ్యె నా చిత్తమునకు
జలువ గొలుపద చం దాస్య వెలయకునికిం
జంద్రికా శూన్యమైన సశాముఖమున.

చేటి—(చూచి) అమ్మాయి గారూ! మీ అదృష్టం పండింది. మీ హృదయ వల్లభుడైన ఆయనే యీయన.

నాయిక—(చూచి సంతోష సాధ్వసములతో) ఒసే! ఈయన్ని చూచి అతి భయంచేత దాపుగా ఇక్కడనే నిల్చుటకు చాలకుండా ఉన్నాను. ఒకప్పుడీయన నన్ను చూడగలరు. అందుచే ఇంకొంచోటికి వెడదాము. (ఉత్కంపముతో సడుగు వేసి) చెలీ! నా ఎడమతొడ అదరుచున్నదే.

చేటి—(నవ్వి) పిఱికిదానా! ఇచ్చటఉన్న సిన్నెవ్వరు చూస్తారు? ముందున్న ఈ ఎఱ్ఱి అన్నో కపు చెట్టును మఱచిపోతివా ఏమి? ఇక్కడే కూర్చుందాము. (అట్లు చేయుదురు)

విదూ—(సరూపించి) మిత్రమా! ఇదే ఆ చంద్రకాంత శిల.

నాయ—(కన్నీళ్ళతో సిట్టూర్పు పుచ్చును.)

చేటి—అమ్మాయిగారూ! మాటలుకూడా వినబడుతున్నాయి. అందుచే అక్కడే మనసుంచి విందాము. (ఇరువురు వినుచుందురు.)

విదూ—(చేతితో గదల్చుచు) మిత్రమా! ఇదే ఆ చంద్రకాంతశిల అని చెబుతున్నాను.

నాయ—మిత్రమా! నీవు లెస్సగా బరికించితివి. (చేతితో జూపుచు)

ఉ. వామకరంబునన్ వెలరు
వారిన మోమరవాల్చి యెంతకున్
రామికి ననుటించి యద
రం బదరన్ వెత పైకి దోఁపఁగాఁ

దా మది రోష మూచుకొ సె
తద్దయు నూర్చుచు నేడ్చుచున్న యా
రామను గన్న డీ చలువ
రాతివితర్దికమీ ఁదనే చుమా!

కావున నా చంద్రకాంత వితర్దికమీ ఁదనే కూర్చుం
దము. (ఇరువురును గూర్చుందురు.)

నాయి—ఒసే! ఆమె ఎవత్తై ఉంటుంది?

చేటి—అమ్మాయిగారూ! మనం చాటుగా ఉండే యీయన్ని చూస్తున్నాంకాబట్టి మి మ్మాయన చూడలేదనుకుంటాను.

నాయి—అది సరే! మఁకి ప్రణయకుపిత మైన యేప్రియజనాన్ని మనసులోఉంచి ఆయనమాటాడు తున్నారు?

చేటి—అమ్మాయిగారూ! ఈ విధంగా సందే హించకండి. మళ్ళీ విందాము.

విదూ—(తనలో) ఇత డీ కథచే మిక్కిలి రంజిల్లుతున్నాడు. అగుగాక! దానినే మరల పలికి

స్తాను. (ప్రకాశముగా) మిత్రమా! అప్పు డేడు స్తున్న అమెతో నీ వేమని పలికావు?

నాయ—మిత్రమా! ఇట్లు పలికితిని.

కన్నీరు నీ వోడ్పుగా నెలరాతి
తిన్నె గన్గొంటినే తెఅవ నీమోము
పున్నమ నెలపొడుపున నుబ్బరించి
చన్నీరు జాల్వార్చు చాడ్పున నుండె.

నాయి—(కోపముతో) ఇంతకంటెను విన దగ్గదేముంది? (కన్నెటితో)అందుచే రా. పోదాము.

చేటి—(చేయిపట్టుకొని) అమ్మాయిగారూ! ఈలా పలకకండి! మిమ్మల్ని చూచినవా రింకొ కటి పలుకుతా రని నా హృదయం నమ్మకుండా ఉన్నది. కావున కథముగిసేదాకా వేచిఉందాము.

నాయ—మిత్రమా! ఈ శిలపై నామెనే చిత్రించి ఆమెచేఁ జిత్రగతమైన యాత్మను వినోద పఱుచుకోఁ గోరుచున్నాను. అందుచే నీగిరితటము నుండి మణిశిలాశకలములను దీసికొని రమ్ము.

విదూ—నీ వాజ్ఞాపించినట్లే. (పరిక్రమించి - వానితో సమీపించి) మిత్రమా! నీ వేడ్కో ఒక రంగే తెమ్మని ఆనతిచ్చావు. నేనైతే ఈకొండ మీద సులభాలైన ఐదుగకాల రంగులు తెచ్చాను. అందుచే ఇంక చిత్రించు. (రంగులను దగ్గఱ పెట్టును.)

నాయ—మిత్రమా! లెస్సగా నాచరించితివి. (గ్రహించి శిలపై నామెను లిఖించుచు గగుర్పాటుతో) మిత్రమా! చూడు. చూడు.

అక్లిష్ట బింబశోభాకర మ్మొచ్చెఁ
గనులపండువు కూర్చు కాంతనెమ్మోమ్ము
రేఖ, చంద్రుసరేఖరీతి తొల్దొల్తఁ
జూడంగఁబడినదై సుఖ మిచ్చు మనకు.

(అని లిఖించును)

విదూ—(కౌతుకముతోఁజూచి) పరోక్షంలో కూడా రూప మిలా లిఖించావు. అహో! ఏ మాశ్చర్యము!

నాయ___(చిఱునవ్వుతో) వయస్య! ఇం దాశ్చర్య మేమి?

గీ. భావనంజేసి యెదుట నిల్పంగఁబడుట
నిజము ప్రియురాలు నాకు సన్నిహిత యయ్యెఁ
దడవతడవనకుఁ జూచి చిత్రమున నీమె
ప్రాయుచుండంగ నింపు చిత్తంబు గలదె?

నాయి___(కన్నీళ్ళతో) చతురికా! కథఅంతా తెలిసిందికదా! ఇంక రా, మిత్రావసువును చూడడానికి వెడదాము.

చేటి___(విచారముతో తనలో) ఏమి! ఈమె మాటలు జీవితమం దాశ లేనట్లుగా కనబడుతున్నాయి. (పైకి) అమ్మాయిగారూ! అక్కడికి మనోహరిక యిదివఱకే వెళ్ళిందిగదా! అందుచే ఒక ప్పుడు మిత్రావసువుగా రిక్కడికే రావచ్చును.

(అంత మిత్రావసువు ప్రవేశించును)

మిత్రా___తండ్రిగారిచే నీవిధముగా నాజ్ఞాపింపఁబడితిని "వత్సా! మిత్రావసూ! కుమార జీమూతవాహనుఁ డిక్కడికి సమీపమునఁనే యుండి

మనచేఁ బరీక్షితుఁడై యోగ్యవరుఁడుగా నిర్ణయిపఁ బడినాఁడు. అందుచే నతనికి మలయవతి యీయఁబడుఁగాక" అని. స్నేహపరాధీనుఁడనైన నేను మాత్ర మనస్థాంతర మనుభవించుచున్నాను. ఏల యన?

శా. ఆ విద్యాధర రాజవంశతిలకం
బాకారవిద్యా వయఃశ్రీవిఖ్యాతుఁడు నార్జవోర్జితుఁడు, న
ర్థిన్ బ్రాణరక్షార్థమై
జీవంబే నిడుదాత, యాతనికి సు
శ్రీరాశి, నా సోదరిన్
దేవింగా నిడు టన్న నా మనసు భ్రీ
తిఁ భీతి నట్టాడెడిన్.

జీమూత వాహనుఁ డిచ్చటనే గౌర్యాశ్రమసంబద్ధమైన చందనలతాగృహమున నున్నాఁడని వింటిని. అందుచే నా చందనలతాగృహమునే ప్రవేశించెదను. (అని ప్రవేశించును)

విదూ— (ససంభ్రమముగా నవలోకించి) మిత్రమా! ఈ అగటాకుతో బొమ్మలో ఉన్న ఈ

కన్యకను కమ్ము. లేకపోతే ఇక్కడికివచ్చిన సిద్ధయువ రాజైన మిత్రావసువు దీని నొకవేళ చూడవచ్చు.

(నాయకుఁడు కదళీపత్రముతోఁ జిత్రము నాచ్ఛాదించును)

మిత్రా—(ప్రవేశించి)కుమార! మిత్రావసువు ప్రణమిల్లుచున్నాఁడు.

నాయ—(చూచి) మిత్రావసూ! స్వాగతము: ఇటఁ గూర్చుండుము.

చేటి—అమ్మాయిగారూ! మిత్రావసువుదొర గారు వచ్చారు.

నాయి—చెలీ! నాకు ప్రియంగా ఉన్నది.

నాయ—మిత్రావసూ! సిద్ధరాజువిశ్వావసువు కుశలియై యున్నాఁడా!

మిత్రా—తండ్రిగారు కుశలముగానే యున్నారు. వారి యానతిచేతనే నీచెంత కరుదెంచితిని.

నాయ—పూజ్యుఁడేమని సెలవిచ్చినాఁడు?

నాయి—(తనలో) తండ్రిగారేమని సందేశం పంపారో వింటాను.

మిత్రా—తండ్రిగారిట్లు చెప్పినారు: "నాకు మలయవతి యను పేరుగల కూఁతురున్నది. ఈ సిద్ధ రాజాన్వయమున కెల్ల నామె ప్రాణము ప్రాణము వంటిది. ఆమెను నేను నీకిచ్చుచున్నాను. గ్రహింప వలెను" అని.

చేటి—(నవ్వి సంతోషముతో) అమ్మాయి గారూ! ఇప్పు డెందుకు కోపించకుండా ఉన్నారు?

నాయి—(చిరునవ్వుతో సిగ్గుతో ముఖము వఁచి నిలఁబడి) చెలీ! నవ్వబోకు. ఈతని అన్య హృదయత్వం మఱిచిపోతివా యేమి?

నాయ—(అపవారించి) మిత్రమా! సంకట మందుఁబడినవార మైతిమి.

విదూ—(అపవారించి) ఆమెను విడిచి యింకొకతెయందు నీమనస్సు రమించదని నాకు తెలుసు. అందుచే ఏదోవిధంగా సమాధానం చెప్పి యిత్తన్ని పంపించు.

నాయి—(కోపముతో-తనలో) హాతాశుడా! ఇది యెవరికి తెలియదు?

చేటి—అమ్మా మగారూ! ఊఁఅడిల్లండి-ఊఁఅడిల్లండి.

విదూ—ఆర్యా! ఇతను పరాధీనుడుగదా! ఇతన్ననునయిస్తే ఏమిలాభం? ఇతసి తల్లిదండ్రులను వెళ్ళి అడగండి.

మిత్రా—(తనలో) ఇతఁడు లెస్సగాఁ జెప్పినాఁడు. ఈయన గురుజనులు వచన మతిక్రమింపఁడు. ఈయన తండ్రిగారుకూడ నీగౌర్యాశ్రమమందే వసించుచున్నారు. అందుచే నచ్చటికేగియీ యన పితరులకు మలయపతిసి బ్రతిపాదించెను.

(నాయిక ఊఁఅడిల్లును)

మిత్రా— (ప్రకాశముగా) ఈ విధముగా హృదయము నివేదించిన మమ్మాఁ బ్రత్యాఖ్యాసించుట కుమారునికే లెస్సగాఁ దెలియును.

నాయి—(సరోషముగా నవ్వి) తిరస్కారంచే తేలికపడికూడా మిత్రావసువు మళ్ళీ ఏదో మాటాడుతున్నాడు.

(మిత్రావసువు నిష్క్రమించును.)

నాయి—(తనలో-కన్నీళ్ళతో, దన్ను జూచుకొనుచు) దౌర్భాగ్య కళంకమలినమున్నూ, దుఃఖ భాజనమున్నూ అయిన ఈ శరీరం ధరించడంనల్ల నాకేం ప్రయోజనం? అందుచే ఈఅశోకపుచెట్టుకు ఈ అతిముక్తలతో బంధించుకుని ఉరిపెట్టుకుంటాను. ఇంతకన్నా ఏమున్నది (ప్రకాశముగా సిగ్గుతో, గూడిన నవ్వుతో) చెలీ! మిత్రావసువు దూరంవెళ్లినాడో లేదో చూడు. నేను కూడా ఇక్కడనుంచి వెళతాను.

చేటి—(కొన్ని యడుగులు నడచి—చూచి—తనలో) ఈమె మన స్సింకోవిధంగా ఉన్నట్లు కన బడుతోంది. అందుచే నేను ముందుకు వెళ్ళకుండా, ఇక్కడనే చాటుగా ఉండి, ఈమె ఏంచేస్తుందో చూస్తాను.

నాయి— (దిక్కులుచూచి, పాశము చేత గ్రహించి, కన్నీళ్ళతో) భగవతి! గౌరీ! ఈజన్మలో నీవు నాయందనుగ్రహం చూపకపోయినా, ఇంకో జన్మలోనైనా ఈవిధంగా దుఃఖభాగినిని కాకుండు నట్లుగా చెయ్యి. (కంఠమునఁబాశ మర్పించును)

చేటి— (చూచి ససంభ్రమముగా సమీపించి) రక్షించండి. రక్షించండి! ఈ రాజకుమారి చెట్టుకు కట్టుకుని ఉరిపోసుకుంటున్నది.

నాయ— (ససంభ్రమముగా సమీపించి) ఆమె యెక్కడ! ఆమె యెక్కడ!

చేటి— అదిగో; అశోకవృక్షందగ్గర.

నాయ— (సహర్షముగాఁజూచి) ఏమి! ఈమె నాకోరికలకు నెలనైన యీ యెలనాగయే. (నాయి కన్ను జేతగ్రహించి పాశమును దొలఁగించును)

గీ. వలదు వల దిట్టి సాహసంపాటు ముగుద!
తియు మీ చిగురాకుఁ గేల్తీవనుండి
ననలు కోయుటకైనఁ జాలనిది యిప్పు
డెట్లురికిఁ బాశమును వహియింపఁగలదు.

నాయి—(భయముతో) చెలీ! ఈతడెవరు? (లెస్సగా నిరూపించి రోషముతో జేయి తొలగించును) ఓయీ! ముంజేయి విడిచిపెట్టు. నివారించడానికి నీవెవడవు. మరణించడానికికూడా నీఆజ్ఞ కావలయునా యేమి?

నాయ—

హారలతికోచిత మ్మగునటుత నీవు
పాశ మర్పించుటకుఁ దోడు పడినకతన
నెంతో నేర మొనర్చి గ్రహింపఁబడిన
పాణి యియ్యది యెటు విడువంగఁ బడును?

విదూ—(చేటిని సమీపించి) ఈమె యీ విధంగా మరణప్రయత్నం చేయడానికి కారణ మేమిటి?

చేటి—నీ నెచ్చెలికాడేకదా!

నాయ—ఏమి! ఈమె మరణవ్యవసాయము నకు నే నా కారణము; నా కది యేమాత్రమును దెలియదుగదా!

విదూ—ఏమమ్మా! ఎట్లు.

చేటి—(సాకూతముగా) నీచెలికాడే తనప్రాణ ప్రియురాల్ని చిత్రపటంలో లిఖించి ఆమెమీది పట్టు పాతంచేత మిత్రావసువు! పతిపాదిస్తూఉన్నను తన్ను గ్రహింపలేదని నిరాశయై యీమె యీప్రయత్నం చేసింది.

నాయ—(సంతోషముతో—తనలో) ఈమె యేనా విశ్వాసువుకూఁతురైన యీ మలయవతి? కాసిచో రత్నాకరమునఁ దప్పఁ జంద్రలేఖ మఱెచ్చట జనించును? ఈమెచే నే నెట్లు వంచితుఁడ నైతిని?

విదూ—అట్లైనచో ఇప్పుడు నా చెలికాఁడు నిరపరాధుడే. బొమ్మలో లిఖింపబడ్డదీమెయే. ఒక వేళ నామాటమీఁద నమ్మకంలేకపోతే స్వయంగా వెళ్ళి శిలాతలంమీఁద చూడు. (నాయిక లజ్జాహర్షములతో నాయకునిఁ జూచుచు హాస్యమును దివియును)

నాయ—(చిఱునవ్వుతో) శిలాతలమునమీఁద లిఖింపఁబడిన నాహృదయవల్లభను జూచువఱకు దీసిని విడిచిపెట్టను.

(అందఱును జందనలతాగృహము ప్రవేశింతురు)

విదూ—(అటియూకు తోలఁగించి) పూజ్యా రాలా! ఈతడికి ప్రాణప్రియురాలైన ఈమెను చూడుఁ చూడు.

నాయి—(సరూపించి — అపవారించి —చిఱు నవ్వుతో) చతురికా! నేనువలె లిఖింపబడ్డది.

చేటి—అమ్మాయిగారూ! నేనువలె లిఖింపఁ బడ్డదంటారేమి? దీనిసోలిక యేలాఁవున్నదంటే మణి శిలమీఁద మీ ప్రతిబింబమే సంక్రమించిందో లేక మీరే లిఖింపఁబడ్డారో తెలియడంలేదు.

నాయి—(నవ్వి) బొమ్మలో చిత్రింపఁబడ్డ నన్ను చూపుచున్న ఇతఁగాడిచే దుర్జనురాలుగా చేయఁబడ్డాను.

విదూ— మిత్రమా! నీకిప్పుడు గాంధర్వ వివాహం నిర్వృత్తమైంది. అందుచే ఆమె ముం జేయి విడిచిపెట్టు. ఈమెయెవ్వరో బుడబుడా ఇటే వస్తూఁవున్నది.

(కొంచెమునవ్వినాయకుఁడు నాయికనువిడుచును)

(చేటి ప్రవేశించును)

చేటి—(హర్షముతో తొందరగాసమీపించి) అమ్మాయిగారూ! అదృష్టంచే వర్తిల్లు తున్నారు. జీమూతవాహన ప్రభువుగారి పితరులచే మీరంగీకరింపబడ్డారు.

విదూ—హీహీ! ప్రియవయస్యుని మనోరథాలు నిండారాయి. కాదు, కాదు. మలయవతీవివాహమంగళం కాగలదు. అందుచే తొందరగావెళ్ళి ఆమెను తీసుకొనిరా" అని. అందుచే రా, వెళదాము.

చేటి—(నాయిక నుద్దేశించి) యువరాజు మిత్రావసువుగారిచే ఇట్లాజ్ఞాపింపబడ్డాను. "నేడే మలయవతీవివాహమంగళం కాగలదు. అందుచే తొందరగావెళ్ళి ఆమెను తీసుకొనిరా" అని. అందుచే రా, వెళదాము.

విదూ—ఓసి! దాసికూఁతురా! ఆమెను తీసుకు వెళ్ళుతున్నావా? మామిత్రుడిక్కడే ఉండిపోవలెనా?

చేటి—(నవ్వి) హతాశుడా! తొందరపడకు. మీకునూ స్నానకాలం సమీపించింది.

నా గా న ం ద ము

(నాయిక సానురాగలజ్జనుగానాయకుసిఁజూచుచుఁ
బరివారముతో నిష్క్రమించును.)

(నేపథ్యమున వైతాళికుఁడు పఠించును)

మ. కలుగంజేయుచుఁ జందనాద్రికిని బు
ష్పావాస మేరుద్యుతిన్
బొలయం జేయుచుఁ జెందిరంపుఁబొడి సి
ప్పున్ సాంధ్యసౌందర్యమున్
విలసన్నూపుర నిస్వనానుగత త
స్వీ హృద్యగీతాళిచేఁ
దెలుపు స్నిగ్ధజనమ్ము నీ పరిణయా
దిస్నానవేళావధిన్.

విదూ—(విని) మిత్రమా! అభ్యంగస్నాన వేళ వచ్చినది.

నాయ—(సంతోషముతో) మిత్రమా! అట్లైన చో నిచ్చట నుండుటవలన ఫలమేమి? రమ్మా మనముకూడఁ దండ్రిగారికి నమస్కరించి స్నాన భూమికే యేగుదము.

క. సమరూప కుల వయో రా
గములను ననోన్యకృతవిగాఢప్రీతిం
గోమరాగుపుణ్యవంతుల
కమరుం గొందఱికె సంగమానంద మిలన్.

(అందరు నిష్క్రమింతురు)

నాగానందము

తృతీయాంకము

(అంత మత్తుఁడు, విచిత్రవిహ్వలవేషుఁడు, చషక హస్తుఁడు నైనవిటుఁడును బుజముమీఁదఁ గల్లు కుండ పెట్టుకొని చేటుఁడును బ్రవేశింతురు.)

విటుఁడు—(సంతోషముతో)

*కాముకులజంటలను కలగూర్చు నొక్కఁడు
తన్నే మరచి తప్పదాగు సంకోకడు
కామదేవుఁడు వాఁడు కామపాలుడు వీఁడు
సాము లిద్దరె నాకు సందేహ మేలా.

పాఠాంతరము

*క. సుర నెపుడు త్రాగువాఁడును
నరులకుఁ బ్రియసంగమం బొనర్చెడువాఁడుఁ
హరియగ్రజుండు, మనసిజుఁ
డిరువురె దైవంబు లంచు నే నూహింతున్.

తృతీయాంకము

గీ. నటుమంచు దయిత వక్త్రిమ్మున న్నల్ల
కలువతావి నుల్లసిలెడు మదిర
వకాళిశేఖరకు మానక తొల్చు నీ
శేఖరకుని మనకి సిద్ధమకద!

(తూలుచు) అరే! ఎవడురా నన్ను కదల్చేవాడు. తప్పక నవమాలికే నాతో మేలమాడుతోం దను కుంటాను.

చేటుఁడు—దొరా! ఇప్పటికూడా నవ మాలిక రాకుండా ఉన్నది.

చేటుఁడు— (రోషముతో) మలయవతి వివాహమంగళం తొలిజాముననే అయిపోయింది. ఇప్పుడు తెల్లవారినప్పటికీ ఇంకా ఆమె రాలే దెందు చేతనో? లేదా ఇప్పుడు మలయవతి పెండ్లివేడుక సమయంలో సిద్ధవిద్యాధర జను లందఱూ తమ తమ ప్రియురాండ్రతో కుసుమాకరోద్యానంలో త్యాగుడుసౌఖ్యం అనుభవిస్తున్నారన అనుకుంటాను. నవమాలిక నాకోస మెదురుచూస్తూ అక్కడే ఉంటుంది. అందుచే నేకూడా అక్కడికేవెడతాను.

నవమాలిక లేకుండా శేఖరకసౌందర్య మనగా నెట్టిది? (తూలుచుఁ బరిక్రమించును)

చేటి—రండి రండి దొరగారూ! ఇదే కుసు మాకరోద్యానం. ఇందులో ప్రవేశించండి.

(ఇరువురును ప్రవేశము నటింతురు.)

(అంత బుజమునఁగల వస్త్రములజతతో విదూష కుఁడు ప్రవేశించును)

విదూ—ఇప్పుడు ప్రియమిత్రుఁడు కుసుమాకరో ద్యానానికి వెడతా డని విన్నాను. అందుచే అక్క డికే వెడతాను. (పరిక్రమించి చూచి) ఇదే కుసు మాకరోద్యానం. ఇంక ప్రవేశిస్తాను. (ప్రవేశించి భ్రమరబాధ నటించుచు) అరే! ఈ దుష్ట మధుకర సమితి నన్నే పీడిస్తున్న దెంచేతనో? (తన్ను వాసన చూచుకొని) ఔను. తెలిసింది. మలయవతి చుట్టా లచే అల్లుడుగారి నెచ్చెలికాణ్ణని గౌరవపూర్వకంగా సుగంధవర్ణకాలచే అలంకరింపబడ్డాను. సంతానక శేఖరకముకూడా నా తలమీద ముడువబడింది. ఆ అత్యాదరమే ఇట్లు కీడుకు కారణమైంది. ఇప్పు

డేమి చేయను? మలయవతిదగ అనుంచే పొందిన ఈ ఎఱుత్తకీయాలజంటచే స్త్రీవేషం ధరించి కండునా ముసుగువేసుకుని వెడతాను. ఈతోతు కొడుకు దుష్టమధుకరసమూహాలు నన్నేమి చేస్తాయో చూస్తాను. (అట్లుచేయును)

విటు—(నిరూపించి, సంతోషముతో) అరే! చేటుడా! (వేలితో జూపుచు, నవ్వుతో) ఇదిగో నవమాలిక నన్నుజూచి నేను ఆలస్యంగా వచ్చానని అలకముసుగువేసుకుని ఇంకోచోటికి వెడుతోంది. అందుచే ఆమె కంఠం కౌగిలించుకొని అనునయిస్తాను. (తొందరగా సమీపించి, విదూషకుని కంఠము గ్రహించి, తొంబూల మీయఁ గోరును.)

విదూ—(మద్యగంధమునూచించుచు) అరే! దూరంగా పో! దూరంగా పో! (అని ముక్కు మూసికొని పెడమొగముగా నిలిచి) ఆ దుష్టమధుకరాలబారినుండి తప్పించుకుని ఇప్పు డింకో దుష్ట మధుకరం వాతపడ్డా నేమిటి?

విటు—ఏమి! ఈమె కోపంచే పెడమొగమైంది. (ప్రణామము చేయుచు విదూషకుని పాద

ములు తన తలమీదఁ బెట్టుకొను) శాంతించు నవ
మాలికా! శాంతించు.

(అంతఁ జేటి ప్రవేశించును)

చేటి—మలయవతమ్మగారి తల్లిగా రిట్లా
ఆజ్ఞాపించారు! "ఒసే! నవమాలికా! కుసుమా
కరోద్యానానికి వెళ్ళి ఉద్యానపాలితయైన పల్లవి
కతో "ఈనాడు తమాలవిధిని ఎక్కువగా అలంక
రించును. మలయవతితోకూడా అల్లుడుగారక్కడికి
వెడతారని చెప్పు" అని పల్లవిక నాచే ఆజ్ఞాపింప
ఒడ్డది. ఇంక రాత్రి ఎడబాటుచే కలిగిన ఉత్కం
ఠచే బాధపడుచున్న ప్రియవయస్యు డైనశేఖర
కుణ్ణి వెతుకుతాను (చూచి) ఇదుగో శేఖరకుఁడు
(రోషముతో) ఇదేమిటి? ఇంకో స్త్రీ నెనతెనో
అనునయిస్తున్నాడు. అందుచే ఇక్కడే నిల్చి ఈమె
యెవ్వరో తెలుసుకుంటాను.

విటు—(హర్షముతో)

గీ. వారిజాసన హరి మహేశ్వరుల కైన
నెవఁడు గర్వముమై ప్రొక్కఁ నెఱుఁగఁ డెపుడు

నట్టి శేఖరకుండు నీ యడుగుఁదమ్ము
లందు నవమాలికా! ఇప్పు డవనతుఁడగు.

విదూ—ఓరి తొత్తుకొడకా! మత్తబాలక!
ఇకఁడ నవమాలి కెకఁడిదిరా!

చేటి—(సరూపించి, చిఱునవ్వుతో. నే నను కుని మదసగవిశుడైన శేఖరకుఁడు ఆత్రేయయ్య వారి ననుయిస్తున్నాడు కాబోలును. అందుచే ఇప్పుడు లేనికోపం తెచ్చుకుని వీళ్ళిద్దరినీ పరిహసిస్తాను.

చేటుఁడు—(చేటిసజూచి శేఖరకుని జేతితో గ్రహించి కదల్చుచు) దొరగారూ! ఈమెను విడనండి. ఈమె నవమాలిక కాదు. ఇదిగో నవమాలిక అలకచే ఎఱ్ఱబడ్డకళ్ళతో చూస్తూ ఇటే వస్తూ ఉన్నది.

చేటి— (సమీపించి) శేఖరక! ఈమె ఎవరు? అనునయిస్తున్నావు?

విదూ—(ముసుగుతీసి) నేన! దురదృష్టవంతు రాలికొడుకును.

విటుఁడు—(విదూషకుని నిరూపించి, రోష ముతో లేచి) అరే! కపిల మర్కటమా! నీవుకూడా నన్ను శేఖరకుణ్ణి మోసగిస్తున్నానటరా! ఓరీ చేటుడా! వీడిని పట్టుకో! ఇంతలో నవమాలికను ప్రసన్నురాలిని చేస్తాను.

చేటి—దొరగారు రాజ్ఞాపించినట్లు.

విటు—(విదూషకుని విడిచి చేటి పాదము లపైఁ బడును) నవమాలికా! శాంతించు. శాంతించు.

విదూ—(తనలో) ఇదే తొలగిపోవుటకు మంచి సమయం. (పటుగెత్తి పోగోరును)

(చేటుఁడు విదూషకుని జండెము పట్టుకొనును. అది తెగును)

విటు—ఎక్కడికిరా! కపిలమర్కటా! పరు గెత్తుతున్నావు. (ఉత్తరీయముచే విదూషకుని మెడ బంధించి లాగును)

విదూ—అమ్మా! నవమాలికా! అనుగ్ర
హించు, నన్ను విడిపించు.

చేటి—(నవ్వి) నేలపై తలపెట్టి నాపాదాల మీద పడినట్లైతే నిన్ను విడిపిస్తాను.

విదూ—(రోషముతో-వణకుతో) అయ్యో! గంధర్వరాజు మిత్రుణ్ణో, బ్రాహ్మణుణ్ణో అయి ఈదాసి కూతురు పాదాలమీద పడతానా?

చేటి—(వ్రేలితో బెదరించుచు - చిఱు నవ్వుతో) ఇప్పుడే పడేటట్లాచేస్తాను. శేఖరకా! లే. నీకు ప్రసన్నురాలి నయ్యానను. (కంఠము కౌగిలించును.) అల్లుడుగారి ప్రియమిత్రుడున్నూ, బ్రాహ్మణుడున్నూ అయిన ఇతడు నీచే అవమానింపబడ్డాడు. ఇది విని ఒకప్పుడు మిత్రావసువుగారు కోపపడతారు. అందుచే ప్రీతితో ఈతని గౌరవించు.

విటు—నవమాలిక ఆజ్ఞాపించినట్లే (విదూషకుని కంఠమున గహించి) ఆర్యా! నీవు చుట్టాని వసి చెప్పి కొంచెం మేలమాడాను. (తల తిరుగు

చుండగా) శేఖరకుడు మత్తబాలకు డన్నమాట నిజమేనా?

విదూ—కాదు. కాదు.

విటు—(సంతోషముతో) అయితే వేళా కోళం చాలును. (ఉత్తరీయము గుండ్రముగాచుట్టి విదూషకుని కాసనముగా నిచ్చును) చుట్టంగా రిక్కడ గూర్చోండి.

విదూ— (తనలో) అదృష్టం చే ఇతని మత్తు తొలగినట్టుంది. (కూర్చుండును)

విటు—నవమాలికా! నీవుకూడా ఈతని చెంత కూర్చో. మీ యిద్దర్నీ ఒక్కమారే గౌరవిస్తాను.

చేటి—(నవ్వి కూర్చుండును.)

విటు—ఒరే! చేటుడా! ఈగిన్నె మంచి కల్లుతో నింపు.

చేటు—(నాట్యముతో గిన్నె నింపును).

విటు—నవమాలికా! నీవు త్రాగి దీని నితని కియ్యి. (తన తలమీదిపూలమాలికనుండి పూలు తీసి గిన్నెలో వేసి మోకాళ్ళపై కూర్చుండి నవ మాలిక కిచ్చును.)

చేటి—(చిఱునవ్వుతో) శేఖరకుడు చెప్పినట్లే (అట్లుచేసి శేఖరకుని కిచ్చును.)

విటు—(విదూషకునికి గిన్నె యిచ్చును) సవమాలిక మోహము తాకుడుచే రసమెక్కువ చేయ బడినదీ, శేఖరకుడు తప్ప ఇతరు డెవ్వడూ ఇంతకు ముందు తాగనిదీ అయిన దీన్ని నీవు త్రాగు. ఇంత కంటె వేఱే గౌరవం నీ కేమి చేయగలను.

విదూ—(సిగ్గుతో గూడినచిఱునవ్వుతో) శేఖరక! నేను బ్రాహ్మణుణ్ణికదా!

విటు—నీవు బ్రాహ్మడవైతే నీ యజ్ఞోప వీత మేదీ?

విదూ—(యజ్ఞోపవీతము తన మేన లేకుండుట చూచి) ఈ చేటుసచే నేను లాగబడుతూఉంటే తెగిపోయినది.

చేటి—(నవ్వి) అట్లైనచో కొన్ని వేదాక్షరాలైనా ఉదాహరించు.

విదూ—అమ్మా! ఈకల్లు కలిపుచే నా వేదాక్షరములు కట్టివేయబడ్డాయి. లేక నీతో నాకు

వివాద మెందుకు? ఈ బ్రాహ్మడు నీ పాదాలమీద పడుతున్నాడు. (అనిపాదములమీదఁబడఁబోవును)

చేటి—(చేతులతో నివారించి) వద్దు. వద్దు. అయ్యగారి ట్లు చేయవద్దు. (శేఖరకునితో) శేఖరక! తొలగు తొలగు. నిజంగా ఈయన బ్రాహ్మడు కదా! (విదూషకుని పాదములమీదఁబడి) ఆర్య! కోపగించకండి. చుట్టానికి తగిన పరిహాసం నేను చేశాను.

విటుడు—నేనుకూడా ఈయన్ని శాంతింప చేస్తాను. (పాదములమీదఁబడి) అయ్యగారు క్షమించాలి. క్షమించాలి. మత్తుకులోనై నేను నేరం చేసిఉంటాను. నే నింక నవమాలికతో పాన భూమికి వెడతాను.

విదూ—నేను క్షమించాను. మీరిద్దరూ వెళ్ళండి. నేనుకూడా ప్రియమిత్రుణ్ణి పోయి చూస్తాను.

(విటుఁడు, చేటుఁడు, చేటి నిష్క్రమింతురు)

విధూ—అదృష్టంచే బ్రాహ్మడికి అకాల మృత్యువు తొలగింది. ఈ త్రాగుబోతు తాకుడుచే మైలపడ్డ నేనుకూడా దిగుడుబావిలో స్నానంచేసి ప్రియమిత్రుణ్ణి చూస్తాను. (అట్లుచేసి నేపథ్యాభిముఖముగాఁ జూచి) ఇదుగో ప్రియమిత్రుడు రూపం దాల్చిన స్వయంవరలక్ష్మిలా ఉన్నమలయవతిని చేతితో పట్టుకొని ఇటే వస్తున్నాడు. అందుచేవెళ్ళి అతడి పజ్జ నిలబడతాను.

(ప్రిమ్మట వివాహవేషాలంకృతుఁడైన నాయకుఁడు, మలయవతి, విభవము ననుసరించి పరివారము (ప్రవేశింతురు)

నాయ—(మలయవతిని నిరూపించి)

మత్త. చూతు, నీలకుఁ జూచు
మాటకుఁ జొత్తుఁ బలుకదు సైజ్ఞకుం
గాతుఁ బక్క-కొదింగి నిల్చును,
గౌఁగిలింతు వణంకు, సం
గాతముల్ చనఁబోఁ జనన్ సమకట్టుఁ
దాను నవోఢ యీ

రీతి వామతచేతనీ యలరించె
న న్నిపు డొంతయున్.*

(మలయవతిని జూచుచు) ప్రియా మలయవతీ!

చ. ఇడుచు జవాబు హుంకృతుల
నే, కడుమానముపూని, మేను పె
ల్లుడుకఁగఁ జేయుచుఁ శేశేధ
రోస్రములన్ దవవహ్ని దీప్తులన్

పాఠాంతరము.

*చం. కనుఁగొనఁ గ్రింపు చూ
చుఁ, బలుకఁ గనుకింపదు పలుకరింపఁ బ్ర
క్కను వెనుజూపి పండుకొను,
గోఁగిటి బల్మి గదింపఁ గంపిలుఁ
జనెడిసఖీజనంబుఁ గని
సద్మము వెల్వడి యేగ నెంచు, ని
ర్వ్యసిత నవోష్ణ వామతనె
పారము లేనిప్రియంబు గూర్చెడిన్.

విడున కనన్యబుద్ధి నినే
ప్రేయసి! ధ్యానముచేసి రేఁ బవ
ళ్ళడరిచితిం దపమ్ము ఫల
మా భవదాస్యము సిద్ధు కాంచితిన్.

నాయి—(అపవారించి) చెలీ! చతురికా! ఇతఁడు కేవలం దర్శనీయుఁడేకాడు, ప్రియంపలుకఁటి కూడా ఎఱుంగును!

చేటి—(నవ్వి) ఓసి! ప్రతిపక్షపాతినీ! ఇది నిజమే. ఇంచులో ప్రియవచన మే మున్నది?

నాయ—చతురికా! కుసుమాకరోద్యానము నకు మార్గము చూపుము

చేటి—రండు రండు. దొరగారు!

నాయ—(పరిక్రమించుచు నాయికను నిర్దేశించి) నీవు మెల్ల మెల్లగా నత్తువుగాక! ఏలయన?

చ. చనుఁగవ ప్రేగె మధ్యమును
శ్రాంత మొనర్పఁగ నేల హారముల్,

ఘనజఘనంబె యయూరువులఁ
గాడ్పఱుప న్నతి కాంచి యేల, కా
ళ్ళను దొడదోయి పూనుటకె
లావు హుళక్కిగ నందె లేల, స్వాం
గసచయ భూషితాంగ వీఁక
గాసికినై నగలేల తాల్చెదో?

చేటి—ఇదే ఆ కుసుమాకరోద్యానం. దొర గారిందు ప్రవేశింతురుగాక!

(అందఱు ప్రవేశింతురు)

నాయ—(అంతటఁజూచి) ఈ కుసుమాకరోద్యానమునొక్క యసన్యశోభ నేమని చెప్పను. ఇచ్చట.

ఉ. చల్లఁగఁజేయుఁ జందనర
సంబు లతాగృహాకుట్టిమాంతములో
జల్లు గృహాల సద్దువిని
పల్వెడి తొండవమున్ శిఖండి, యం

త్రోల్లలితంబు వారిచయ
ముల్లసిడి నింపుచుఁ జెట్లపాదులం
బెల్లుగఁ బాతవేగలఘు
వేపితపుష్పరజఃపిశంగమై.

మజీయము.

శా. గానారంభములన్ లతాగృహములం
గాలం బ్రతిధ్వానముల్
పూన న్మానపరాగపాళి నోడళుల్
బుక్కాకము సంపర్కమున్
దేనెల్ తృప్తిగఁ గ్రోలుచుఁ బ్రియులతోఁ
దేంట్లివ్వి యొప్పారెడిం
బానోత్సాహమహమ్మ్మ తా మనుభవిం
పంగూడిన ల్లెడన్.

విదూ—మిత్రమా! నీకు జయ మగుఁగాక!
పూజ్యారాలా! నీకు స్వస్తి.

నాయ— వయస్యా! చాల ఆలస్యముగా
వచ్చితివి.

నాగానందము

విదూ—మిత్రమా! శీఘ్రంగానే బయలు దేరాను. కాని వివాహమంగళానికి కూడినసిద్ధ విద్యాధరుల పానమహోత్సవం చూచేకుతూహలంచే తిరుగుతూ ఇంతసే పాలస్యం చేసాను. ప్రియవయస్యుడుకూడా దీన్ని చూచుగాక!

నాయ—అట్లే. నీవు చెప్పినట్లే. (అంతటను జూచి) మిత్రమా! చూడు! చూడు.

శా. గంధంబుల్ మెయిఁబూసి, తాల్చి మెడలం
గల్పవ్రజాల్ చిత్రతం
బొందఁ వస్త్రము లచ్ఛముల్ మణిలస
ద్భూషాప్రభాసంగతిఁ
సుందర్యాళినిపీతశిష్టమధువుల్
చొక్కంగ సేవింతు రీ
గంధర్వుల్ జతగూడి సిద్ధతతితో
గంధద్రుమచ్ఛాయలఁ.

అందుచే రమ్ము. మనముకూడఁ దమాలవీథి కేగుదము.

(అందఱు పరిక్రమింతురు)

విదూ—ఇదే తమాలవీధి. పూజ్యారాలి మొహం శరత్సంతాపపీడితంలా కనబడుతూ ఉంది. అంచేత ఈ పటకరాతివిూదనే కూర్చోండి.

నాయ—మిత్రమా! లెస్సగాఁబరిశీలించితివి.

క. చెక్కిళుల కాంతిచేతను
జుక్కలరాయని జయించి సుందరియాస్యం
బు క్కమలమిత్తుర్రిరుచి నెఱు
పెక్కి యిపుడు తమ్మిగెల్వ సచ్చించుఁజుమీ!

(మలయవతిని జేతితోఁ బట్టుకొని) ప్రియా! ఇచ్చట గూర్చుందము.

(అందటును గూర్చుందురు)

నాయ—(నాయిక ముఖ మెత్తి చూచుచు) చెలీ! కుసుమాకరోద్యానకుతూహాలుల మైన మాచే నీ వనవసరముగా శ్రమపెట్టఁబడితివి. ఏలయన?

కం. కనుబొమ లనుతీవెల నె
ఱ్ఱనియధరకిసాలయములఁ గ్రొత్తెడి నీ యా

నన మియ్యది యగు నందన
వన మన్యము కేవలంపు వన మనఁగఁ దగున్.

చేటి—(చిఱునవ్వుతో విదూషకుని నిద్రే శించి) విన్నావా! అమ్మాయిగా రెట్లా వర్ణింపఁ బడుతున్నారో.

విదూ—చతురికా! ఆలాగర్వించకు. మనలో కూడా దర్శనీయు లైనవ్యక్తులు లేకపోలేదు. కాని ఈసుచేత ఎవ్వరూ వర్ణింపకుండా ఉన్నారు.

చేటి— (చిఱునవ్వుతో) అయ్యగారూ! మిమ్మల్ని నేను వర్ణిస్తాను.

విదూ—(హర్షముతో) అమ్మా! బ్రతికి పోయాను. ఈ అనుగ్రహం నాకు చూపు. అప్పు డీతడు నీ వట్టివాడ విట్టివాడవు, కపిలమగ్గ టాకారుడవు అని మళ్ళీ అనకుండా ఉంటాడు.

చేటి— అయ్యగారూ! పెండ్లిజాగరణసమ యంలో మీరు కళ్ళుమూసుకుని నిద్రిస్తూ మిక్కిలి అందంగా కనబడ్డారు. మీరావిధంగానే నిలబడండి. నేను వర్ణిస్తాను.

(విదూషకుఁ డట్లే చేయును)

చేటి—(తనలో) ఈతఁడు కళ్ళుమూసుకుని నిలబడాక నీలనసంలాంటి తమాలపలవరసంతో ఇతనిముఖం నల్లనయేట్లా చేస్తాను.

(లేచి తమాలపల్లవములను గ్రహించుట, వాసని బిండుట నటించును. నాయికానాయకులు విదూషకునిఁ జూచుచుందురు)

నాయ—మిత్రమా! నీవు ధన్యుడవైతివి. మే మిచ్చట నుండఁగనే నీ విట్లు వర్ణింపఁబడితివి.

(చేటి తమాలరసముతో విదూషకునిముఖము నల్లగాచేసి నాయకునిముఖము చూచి మందహాసము చేయును)

నాయ—(నాయికాముఖము చూచి)

ఆ. వె. ముగ్ధనేత్ర! నీదుమోవిపల్లవమందు
స్మితసుమోదయంబు చెన్నువిూఱు
ఫలముమాత్ర మొందు పజ్జఁ గానంబడుఁ
గాంచుచున్న నాదుకనులయందు.

విదూ—చేటి! నీ వేం చేశావు?

చేటి—నాచే నర్పింపఁబడితిరిగదా!

విదూ—(చేతితో ముఖము తుడుచుకొని చేతిసజ్ఞచి రోషముతో దండకాష్ఠము నెత్తి) ఓసి దాసికూతురా? ఇది రాజకులంగదా! ని న్నిప్పు డేం చేస్తేది. (నాయకుని నిర్దేశించి) మిత్రమా! మీ ముందే నే నీ దాసికూతురిచే ఈవిధంగా ఖలీకరింప బడ్డాను. నే నిక్కడ ఉండి ఇంకేం ప్రయోజనం. ఇం కెక్కడికైనా వెడతాను. (నిష్క్రమించును)

చేటి—నిజంగా ఆత్రేయ అయ్యగారికి నా మీద కోపం వచ్చింది. అంచేత వెంటనే వెళ్ళి బతిమాలుతాను.

నాయి—చెలీ! చతురికా! న న్నొంటరిగా విడిచి వెడుతున్నా వేమిటి?

చేటి— (నాయకు నుద్దేశించి-చిఱునవ్వుతో) ఈవిధంగా చిరకాల మొంటరిగా ఉండు

నాయ—(నాయిక ముఖముచూచి)

చ. ఖగకిరణోగ్రసంగతము

కావుటఁ బాటల కాంతి తొల్కుచున్
బరిసర దచ్ఛదంత కిర
ణంబులఁ గేసరముల్ వెలార్చు సుం
దర మగునీదుమోము ముగు
దా! నిజ మబ్జసమాన మయ్యోడిన్,
మఱి మకరంద మానుచుఁ గ
నంబడ దేటికిఁ దేటి యచ్చటన్?


(నాయిక నవ్వి వెనుగ మింకొకవంకకుఁ ద్రిప్పును. నాయకుఁడు మరల నదే పఠించును)

(పటాక్షేపముగాఁ బ్రవేశించి)

చేటి—మిత్రావసువు దొరగా రేపోపనిమీద కుమారుని చూడడానికి వచ్చారు.

నాయ—ప్రియా! నీవు నీ యింటి కేగుము. నేనుగూడ మిత్రావసువునుజూచి శీఘ్రముగా వచ్చెదను.

(నాయిక చేటితోఁ నిష్క్రమించును)



(అంతట మిత్రావసువు ప్రవేశించును.)

మిత్రా—

తే. ఉగ్రశత్రునిఁ బరిమార్పకుండ నీను
రాజ్య మపహృత మయ్యె నరాతిచేత
ననుచు నపగతలజ్జుఁడ నౌచు నెట్లు
పలుకఁజాలుదు జీమూతవాహానునకు.

చెప్పకుండ వెళ్ళుట యుక్తము కాకపోవుటచేఁ జెప్పియే వెళ్ళెదను. (అని సమీపించును)

నాయ—(మిత్రావసువును జూచి) మిత్రావసూ! ఇటఁ గూర్చుండుము.

(మిత్రావసువు కూర్చుండును)

నాయ—(నిరూపించి) మిత్రావసూ! సంరంభము నొందినవానివలెఁ గనఁబడుచున్నావు.

మిత్రా—ఆ మతంగహాతకుని విషయమున సంరంభ మనఁగా నెట్టిది?

నాయ—మతంగుఁ డేమి చేసినాఁడు?

తృతీయాంకము

మిత్రా— స్వనాశమునకై మీ రాజ్యము నాకర్పించినాడు.

నాయ—(సంతోషముతో - తనలో) ఇది సత్యమే యగునా?

మిత్రా—ఆతని విధ్వంసనమునకై కుమారుఁ డజ్ఞ నొసంగవలయును. వేయేల?

మ. సకలాభ్రధ్వగముల్ విమానములు సం
సర్పించి సల్వంక, సూ
ర్యకరంబుల్ స్థగియించి, కారునబలెన్
శ్యామత్వమీయం బగం
టికి, సిద్ధావళి పోరి కేగు నిపుడే
నీ యాన ప్రాపించి, నీ
కిఁక సిద్ధంబ మదారినాశభయన
మ్మేలేశ మా రాజ్యమున్.

లేదా బలసమూహములతో నేమి పని?

క. సరయూకృష్ణాసి సరం
తరుచి సటాభారభాసి నా యొక్కసిచే

గిరి వెల్వాడు హరిచేఁ గరి
కరణినెఱుఁగుమని మతంగఖలుఁడటుననుచుఁ.

నాయ— (తనలో - చెవులు మూసికొని)
అయ్యో! దారుణముగా నుడువఁబడినది. నే నిట్లు పలికెదను. (ప్రకాశముగా) మిత్రావసూ! అది నీకెంత పని! బాహుబలసంపన్నుఁడ వగునీయెడ సంత కధికముగాఁగూడ సంభావింపఁ దగియున్నది. కాని,

గీ. ఆత్మదేహమునైనఁ బదార్థమునకు
నతికరుణ నెవ్వఁ డీచ్చు నర్థార్థిఁ డయి
యతఁడు రాజ్యముకొఱకు కోట్లు లనువఱతించుఁ
బ్రాణిగణహింస యసియెడు క్రౌర్యమునకు.

మఱియు క్లేశములయెడఁ దక్క నా కింకొకయెడ శత్రుబుద్ధియే లేదు. అందుచే నీవు నాకుఁ బ్రియ మొనరింప సచ్చింతువేని క్లేశవశీకృతుఁడును, దీనుఁడు నగుమతంగహతకుని దయఁ జూడవలయును.


మిత్రా—(సామర్షహాసములతో) మనకుప కార మొనరించినవాఁడును, కృతజ్ఞుఁడు నగుసట్టి వానిని దయఁ జూడకుండుట యెట్లు?

నాయ.—(తనలో) ప్రత్యగ్ర కోపక్షిప్త మానసుఁ డైనయీతని నిప్పుడు నివర్తింప శక్యము గాదు. అందుచే నట్లందును (ప్రకాశముగా) మిత్రావసూ! లెమ్ము. లోనికే యేగుదము. అక్కడనే నీకు బోధించెదను. ఇప్పుడు ప్రొద్దు పడమటికి వ్రాలినది.

మ. అళి వెల్వార్చుచు సుప్తిముద్రిత ప్రబం.
ధాంభోజకోశంబు. సి
చ్చలు నాశాపరిపూరణ ప్రవణ భా
స్వత్తోన్నప్రసంప్రీణితా
ఖిలలోకుం డయి, గుంకుచు స్వానుతి వా
గ్విస్తాస్యసిదేక్షితుం
*డలరున్ భాస్కరుఁ డొక్కఁడే పరహితై
కారంభతన్ శ్లాఘ్యుఁడై.
(అందఱు నిష్క్రమింతురు)

పాఠాంతరం.

*అలరున్ మిత్రుఁడొకండె తొఁబరహితై
కారంభతన్ శ్లాఘ్యుఁడై.



అంకము

నాగానందము

చతుర్థాంకము

(అంతటఁ గంచుకియు, రక్తవస్త్రయుగళము
ధరించి ప్రతీహారుఁడును బ్రవేశింతురు)

తే. గీ. నగళులందు వ్యవస్థ నొనర్చుచుండి
ప్రతిపదమునందుఁ దడఁబాటు వాపుకొనుచు
దండనీతిపరుండ వార్థకయుతుండ
నై యనుకరింతు నృపవృత్త మఖిల మిపుడు.

ప్రతీహారుఁడు—అయ్యా! వసుభద్రయ్యగారూ! తమ రెక్కడికి బయలుదేఱినారు?

కంచు—మిత్రావసు మహారాజజనసులైన దేవిగారిచే"కంచుకీ! నీవుమలయవతికిని, నల్లుడుగారికిని బదిరోజులవఱకు రక్తవస్త్రములు తీసికొని పోవలయు"నని యాజ్ఞాపింపఁబడితిని. రాజకుమారి

మలయవతి యత్తవారియింట నున్నది. జీమూత వాహనుడును యుపరా జైనమిత్రౌనసువ్రతో సముద్రతీరము చూచుటకరిగె నని వింటిని. అంచుచే రాజకుమారి చెంత కేగవలయునో, అల్లుడుగారి చెంత కరుగవలయునో తెలికుండ నున్నది.

ప్రతీ—అయ్యా! రాజకుమారి దగ్గఱకి వెళ్ళుటయే మంచిది. అచ్చటి కీ పాటి కల్లుడుగారుకూడ వచ్చియుందురు.

కంచు—సునంద! లెస్సగా నుపదేశించితివి? నీ వెక్కడి కరుగుచున్నావు?

ప్రతీ—నేనును విశ్వావసు మహారాజుగారిచే నియోగింపబడితిని "సునంద. వెళ్ళి మిత్రౌవసువ్రతోఁ జెప్పుము. ఈ దీపప్రతిపదుత్సవము నందు మలయవతికిని నల్లుఁడుగారికిఁ నుత్సవము నకుఁ దగిన దేదైన నీయవలయును. అందుచే వచ్చి దానిని సమర్పింపు"మని. తమరు రాజకుమారిచెంత కరుగుఁడు. నేనును మిత్రౌవసుయువరాజుగారిని దీసికొని వచ్చుటకై వెళ్లెదను.

(నిష్క్రమింతురు)

విష్కంభకము

నాయ— (అంత జీమూత వాహనుఁడును మిత్రావసువును బ్రవేశింతురు).

చం. నిలయము చెట్లక్రింద, శయ
నీయము శాద్వల, మాసనమ్ము ని
ర్మలశిల, శీతపర్ష్ణశే
రంబులు పానము, లేళ్ళు తోడు, నుం
పలశన, మిట్లయాచిత స
మస్త నిభూతిద మీవనాన న
స్థులఁ గనమిన్ బరార్థకృతి
దూరత నుసిక్ యొకండె దోషమా.

మిత్రావసు—(పైకిఁజూచి) కుమార! త్వర పడుము. త్వరపడుము. సముద్రమునకిది పోటు వేళ.

నాయ—(విని) బాగుగాఁ బరిశీలించితివి.

శా. పైకేతెంచుజలేభరాజరభసా
స్ఫాలానుబంధోద్ధతం
బై కల్పించుచు మాఱుమ్రోతలగ ద
ర్యంతఃప్రదేశాల, న

స్తోకంబున్ శ్రుతిమార్గభేదకమునై
తోతెంచుట మ్రోఁతదే
సాకంపోజ్జ్వలనైకశంఖ ధవళం
బై వేల యేతెంచిడిఁ.


మిత్రా—అప్పుడే రానేనచ్చినదిగదా!

కం. లలిత లవంగకిసాలయ
ములఁ దిసి త్రేన్చు కరి మకరముల యుద్ధారం
బుల నబ్ధివేల యిది యు
జ్జ్వలమణిరుచిరంజితమ్మ్నన లె భాసిల్లున్.

అందుచే రమ్ము! ఈ జలప్రసరణ మార్గమునుండి తొలఁగి యీ పర్వతసానుసమీపమార్గమునుండి వెళ్లుదము.

నాయ—(పరిక్రమించి,చూచి) మిత్రావసూ! చూడుచూడు! శరత్కాలధవళము లై నజలదబృంద ములచే నావరింపఁబడి యీ మలయపర్వతసానువు హిమవద్గిరిశిఖరశోభ నుద్వహించు చున్నది.

మిత్రా—కుమార! ఇవి మలయాచలసాను వులు కావు. పాముల యెముకల సమూహాములు కదా!



నాయ—(ఉద్వేగముతో) కష్టము. ఏ కారణముచే నని యిట్లు సంఘాతమరణము నొందినని.

మిత్రా—కుమార! ఇవి సంఘాతమరణము నొంది యుండలేదు. దీనిసంగతి వినుము. మున్ను తన ఱెక్కలగాలులచే సమస్తసముద్రసలిలముల నపాస్తములఁ గావించి తాఁడు జనమున రసాతల మునుండి పాములఁ దివిచి తివిచి యనుదిన మూహా రించుచుండెను.

నాయ—(సోద్వేగముగా) కష్టము. ఈతఁ డతి దుష్కరమైనకర్మ మాచరించు చున్నాఁడు. తరువాత. తరువాత.

మిత్రా— తరువాత సర్వోరగలోకవినాశ భీతుఁడును, నాగరాజు నైనవాసుకిచే గరుత్మం తుఁడు చెప్పఁబడెను.

నాయ—(సాదరముగా) నన్ను ముందుగాఁ దిను మనియా?

మిత్రా—కాదు. కాదు.

నాయ—మఱి యేమను?

మిత్రా—ఇట్లు చెప్పఁబడినాఁడు. వైనతేయ! నీ రాకవలనభయముచే వేలకొలఁది పాపపడఁతుల గర్భములు విచ్ఛిన్నము లగుచున్నవి. శిశువులును బంచత్వము నొందుచున్నవి. ఈవిధముగా మాకు సంతానవిచ్ఛేద మగుచున్నది. నీకును స్వార్థభంగ మావహిల్లుచున్నది. అందుచే నీ వెవరినిమిత్తమై నాగలోకముపైఁ గవియుచున్నావో యట్టి నాగు నొకొక్కనివారి తీరస్థితుఁడ వైనసీకుఁ బంపెదను.

నాయ—కష్టముగదా! నాగరాజుచే బన్న గములు రక్షింపఁబడిన దీ తీరుననా?

గీ. రెండువేల జిహ్వాలయం దొకండుకూడఁ
గాకపోయెనె, సర్పరక్షణముకొఱకు
నిత్తు కశ్యపసుతునకు నీ మదీయ
కాయ, మంచును వచియింపఁగల రసజ్ఞ.

అటుపిమ్మట.

మిత్రా—పక్షీరా జందు కంగీకరించెను.

చం. అటు నియమం బొనర్చి విస
తాత్మజుఁ డన్వహా మొకఁ డొకఁడై

నటు విట నాహారింపఁ బవ
నాశేషనాథుల వారికీకస
చ్ఛటలు హిమావనీధర ల
సదుచిన్శోభితముల్ వినృద్ధి పొ
కటముగఁ గాంచెఁ గాంచు నిఁక
గాంచుచు నున్న వహఃక్రమంబునన్.

నాయి—(ఆశ్చర్యముతో)

గీ. అఖిల మాలిన్యములకును నాలవాల
మతికృతఘ్నము నశ్వరం బైనయట్టి
కుత్సితాంగనిమి త్తమైకూడ నహహా!
అఘములను మూఢమానవు లాచరింత్రు.

అకటా! నాగముల కంతులేని యెట్టివిపత్తు సంభవించినది! (తనలో) నాశకీరము నొసంగుటచే నేనొక్క సర్వప్రాణముల నైన రక్షించుటకు సమర్థుఁడ నగుదునా?

(అంతఁ బ్రతీహారుఁడు ప్రవేశించును)

ప్రతీ—కొండకొన కెక్కితిని. ఇంక మిత్రావసువును వెదకెదను. (పరిక్రమించి) మిత్రావసు

నల్లుఁడుగారిచెంత నున్నాఁడు. (సమీపించి నమస్కరించి) కుమారులకు జయ మగుఁగాక!

మిత్రా—నీవిచ్చటి కేమికారణమున వచ్చితివి?

(ప్రతీహారుఁడు చెవిలో జెప్పును)

మిత్రా—కుమార! తండ్రిగారు నన్ను రమ్మనుచున్నారు.

నాయ—అయినచో వెళ్ళుము.


మిత్రా— కుమారుఁడుకూడ బహుప్రత్యూషాయభూయిష్ఠ మైనయీ ప్రదేశమునఁ గుతూహలముచేఁ జిరకాల ముండరాదు.

(అని ప్రతీహారునితో నిష్క్రమించును)

నాయ—నేనును గిరిశిఖరమునుండి దిగి సముద్రతీరము నవలోకించెదను. (పరిక్రమించును)

(నేపథ్యమున)

హా! కుమార! శంఖచూడ! నీవు చంపఁబడుతూ వుండగా నేను చూడవలెనా?



నాయ—(విని) స్త్రీ జనార్తాలాపమువోలె వినవచ్చుచున్నది. అందుచే వెళ్ళి ఆమె యెవ్వరో, ఆమె కెందుండి భయము కలిగినదో స్పష్టముగాఁ దెలిసికొందును. (పరిక్రమించును)

(తరువాత నేడ్చుచున్న వృద్ధజననిచే ననుగమ్యమానుఁడై శంఖచూడుఁడును, గోపాయితవస్త్రయుగళుఁ డైనకింకరుఁడును ప్రవేశింతురు)

వృద్ధ—అయ్యో! కుమారా! శంఖచూడ! నీవు చంపఁబడుతూ వుండగా నేను చూడనలెనా? ఈమోముచంద్రుడు లేకున్న ట్లయితే నాహృదయం పాతాళంలాగ చీకటిమయ మెపోతుంది.

శంఖ—అమ్మా! ఏల యిట్లతివిక్లబత్వముచే మమ్మింతగాఁ బీడించెదవు.

వృద్ధ—(చిరకాలముచూచి కుమారుని యవయవములను స్పృశించుచు) అయ్యో! కొడుకా! సూర్యునకిరణాలుకూడా ఎన్నడూ చూడని నీ సుకుమారదేహాన్ని నిర్దయాత్ములై గరుడు డెట్లా భుజిస్తాడు. (కంఠము కౌగిలించి బిగ్గరగా నేడ్చును).

శంఖ—అమ్మా! ఇంక నేమ్పు చాలింపుము.

క. పుట్టినవానిని గొంగిటఁ
బెట్టు నసత్యతయె దాదివిధమున మొదటన్
బెట్టు జనయిత్రి పిదపనె
యట్టి యెడం జోటుగలదె యూరటమునకున్.


(పోఁగోరును)

వృద్ధ—కోడలా! ఒక ముహూర్తకాలమైన ఆగుము. ఇంతలో నీమొగం చూస్తాను.

కింకరుఁడు— (సాక్షేపముగా) కుమార! నమ్మ శంఖచూడా! రమ్మ మీ అమ్మామాటల కేమిలే. పుత్రస్నేహమోహితురా లైనయీమె రాజకార్యం తెలుసుకోలేకుండా ఉన్నది.

శంఖ—ఇదిగో వస్తున్నాను.

కింక— (తనలో) ఇతఁడు వధ్యశిలచెంతకు తీసుకురాబడ్డాడు. అందుచే ఈతనికి వధ్యచిహ్నమైనరక్తాంశుకయుగళ మిచ్చి వధ్యశిల చూపిస్తాను.



నాయ—(చూచి) ఆ స్త్రీ యీమెయే. (శంఖచూడుసఁజూచి) ఈత డీమె కుమారుఁడై యుండవచ్చును. ఇతనికొఱకే యీమె యేడ్చుచుండును. (అంతటను జూచి) ఈమె కిచ్చటనే భయకారణమును గానఁబడుటలేదు. ఈమె కెక్కడినుండి భయమావహిల్లి యుండును? సమీపించి యడుగుదునా? కాదు. సంభాషణ సాగుచునే యున్నది. ఒకవేళ దానినుండియే కారణము వ్యక్తము కాఁగలదు. అందుచేఁ జెట్టుచాటుననుండి యాలించెదను. (అట్లుచేయును.)

కింక—(కన్నీటితో దోసిలియొగ్గి) కుమారా! శంఖచూడా! ప్రభువుగారి ఆదేశమని చెప్పియే ఈలాంటి నిష్ఠురవిషయం చెప్పబడుతోంది.

శంఖ—భద్రా! చెప్పుము.

కింక—నాగలోకస్వామి యైనవాసుకి సన్నాజ్ఞాపిస్తున్నాడు.

శంఖ—(తలపై దోసిలియొగ్గి సాదరముగా) ప్రభువేమని యాజ్ఞాపించుచున్నాఁడు?

కింక—ఈ ఎఱ్ఱబట్టలజంట కట్టుకొని వధ్యశిల నెక్కుము. అప్పుడీ యెఱ్ఱబట్టల గుర్తుచే కనిపెట్టి గరుడుడు నిన్ను భక్షిస్తాడు అసి.

నాయి—కష్టము. ఈ దీనుఁడు నాసుకిచే గరుడుని కాహారముగా నీఁబడినాఁడు.


కింక—శంఖచూడ! దీన్ని పుచ్చుకో (అని వస్త్రయుగళ మిచ్చును)

శంఖ— (సాదరముగా) ఇట్లిమ్మ్ (అని (గహించి) స్వామియాన తలదాల్చితిని.

నృద్ధ—(కుమారునిచేత వస్త్రములుచూచి తొమ్మ్ బాదుకొనుచు) అయ్యో! కొడుకా! ఇది పిడుగుపాటుతో సమానంగా కనబడుతున్నది. (అని మూర్ఛిల్లి పడును).

కింక—గరుడుడు వచ్చేవేళ సమీపించింది. అంచేత శీఘ్రంగా తొలగిపోతాను. (అని నిష్క్రమించును).

శంఖ—అమ్మా! ఊఁ అడిల్లు మూఁ అడిల్లును.



వృద్ధ—(ఊఅడిల్లి -కన్నీటితో) అయ్యోనత్తాన! అయ్యో కొడుకా! అయ్యో! మనోరథశతలబా! అయ్యో! భక్తా! అయ్యో! వినయసముద్రుడా! పున్నమచంద్రుడిలాంటి నీముఖ మింకెక్కడచూడ జాలుతాను. (కంఠము కౌగిలించి యేడ్చును).

నాయి—అహా! గరుడుని సర్దయత్న మేమని చెప్పను?

చ. వనరుచు బిట్టు మూఢ యయి
బాష్పము లోడ్చుచు మాటిమాటికిన్
దనయ! యెవండు నీకు శర
ణంబని దిక్కులు చూచు చార్తుడై
జననికుటింగట న్నిలుచు
జాతుని నిర్దయుఁ డై భుజించుతా
ర్క్ష్యుని దగుముక్కె కా దెడఁద
కూడను వజ్రమయం బగుంగదా!

శంఖ—(దుఃఖాతిశయముచేఁ దల్లి హృదయ భేదమును శంకించి యీమెనుగూర్చి)

చ. ఎవ రొనరింప రర్థుల యభీష్టము వంధ్యముగా దయార్ద్రులై
యెవరు దయాపరిగ్రహిత నెంచరు స్వార్థమునుం బరార్థమై
యెవరు పరోపతాపమున నెప్డు తపింతురు గతించి రట్టిసా
ధువు లీక నమ్మరో! యెవరితో మొఱనెట్టిద వాపు మగ్రువుల్.

(తనచేతితోఁ దల్లి కన్నీరు తుడుచుచు) అమ్మా! నీ కీ వైక్లబ్య మెందుకని? తల్లీ! ఊఱడిల్లుమూఱడిలుము.

వృద్ధ—(కన్నీటితో) కొడుకా! ఎట్లా ఊఱడిల్లేది? ఒక్కడేకొడుకని చెప్పి దయగలవాడైన నాగరాజు వాసుకిచే నీ వెందుకు నివారింపబడలేదు. హా! కృతాంతహతకా! జీవలోక మంతా యీ విధంగా అడ్డులేక సాగుతూ ఉండగా క్రూరిగుండె వాడ వైనీ విప్పుడు నాకొడుకు నెందుకు మఱచిపోవైతివి? దురదృష్టవంతురాల నైననేను సర్వ విధాలా నిహతురాల నైతిని.

నాయ—(సకరుణముగా)

గీ. బాంధవాళి పరిత్యక్తుఁ బరమదీను
గళగతప్రాణు వీని రక్షణము సేయ
నోపనయ్యెదనేని ప్రయోజనమ్మ్మె
కలుగు నెయ్యది మామకాంగంబువలన?

అందుచే సమీపించెదను.

శంఖ—అమ్మా! హృదయమును దృఢ పఱచుకొనుము.

వృద్ధ—హా! కొడుకా! శంఖచూడ! నాగ లోకాన్ని రక్షించేవాసుకే నిన్ను విడిచినప్పు డింక నిన్ను రక్షించేవా రెవరు? నే నెట్లా ఓర్చి డిల్లగలను.

నాయ—(త్వరగా సమీపించి) నేను. నేను.

వృద్ధ—(ససంభ్రమముగా గరుడభ్రాంతిచేఁ దనయు త్తరీయముచేఁ బుత్రునిఁ గప్పుచు నాయకుని సమీపించి) వినతానందనా! నన్ను తిను. ఈనాడు నాగరాజుచే నీ కాహారనిమిత్తం పంప బడ్డాను.

నాయ— (కన్నీటితో) అహహో! పుత్ర వాత్సల్యమే మని చెప్పను?

క. తనయానుర కయీాయము
కను వైక్లబ్యంబు దీనిఁ గాంచినయెడ ని
ర్ఘృణహృదయుఁ డైనవాతా
శనశత్రువుకూడ జాలిచను నని యెంతున్.

శంఖ— అమ్మా! భయమింకఁ జాలింపుము. ఈతఁడు నాగశత్రువు కాఁడు చూడుము.

క. పెనుపాముల తల మాంసము
తునియఁ దొరఁగు రక్తవితతిఁ దోఁగిన తుండం
బున నొప్పు గరుడుఁ డెచ్చట
వినతుఁ డితఁడు సత్త్వశీల విగ్రహుఁ డెచటన్.

వృద్ధ— కొడుకా! నీచావుచే భీతురాలనైన నాకు సకలజీవలోకమూ గరుడమయయంగానే కన బడుతున్నది.

నాయ— అమ్మా! భయపడకుము. నేను విద్యాధరుఁడను. నీకుమారుని రక్షించుటకే వచ్చితిని. అందుచే నీవు ధైర్యముగా నుండుము.

వృద్ధ—(సంతోషముతో) కొడుకా! మళ్ళీ పలుకు మీ అక్షరాలు.

నాయ—వీసిసి మాటిమాటికిఁ బలుకుటచే నేమి ప్రయోజనము? కార్యముచేతనే నిరూపించెదను.

వృద్ధ—(తలపై నంజలి బంధించి) వత్సా! చిరకాలము జీవింపుము.

నాయ—

గీ. ఇమ్మ్మ నా కిది వధ్యచిహ్నమ్మ్మ తల్లి!
దీనిఁ దాలిచి భవదీయసూనుజీవి
తావనార్థము పక్షికులాధిపతికి
నస్మదంగంబు నొసఁగెద నాహరింప.

వృద్ధ— (చెవులు మూసికొని) అమంగళం తోలఁగిపోవుగాక! వత్సా! నీవు నాకు శంఖచూడుడితో సమానమైనకుమారుడవు. లేక చుట్టాలచే విడువబడ్డ నాకుమారుణ్ణి నీ శరీరదానంచేత రక్షింపబూనడంచేత శంఖచూడుడికంటేకూడ ఎకు

శంఖ—(విషాదముతో) ఆహా! ఈ మహా సత్త్వనిభావము లోకవిపరీతముగా నున్నది. ఏల యన?

మ. తిసయేం గుక్క-పొలన్ శ్వపాకునటు గా
ధేయుండు ముద్దేనఁ; జెం
డెను చేనం బరమోపకారి యగు నా
డీజంఘునిం గౌతముం,
డనయం బీ ఖగరాజు సర్పముల నా
హరించు నెడ్డాన, నీ
ఘనుఁ డా ప్రాణము జాలిమ్రోఁ దృణ మనం
గా వీడు నన్యార్థమై.

(నాయకునుద్దేశించి) ఓమహానుభావా! నీచే నాత్మ ప్రాణదానన్యవసాయనిర్వాజ మైనదయాళుత్వము నాయెడఁ జూపఁబడినది. అందుచే నీ నిర్బంధ మింకఁ జాలును. చూడుము.

కం. మాదృశులు క్షుద్రజీవులు
మేదిని జనియింత్రు చంద్రు మృత్యువివశులై
త్వాదృశుల కబ్బు నెచ్చటఁ
బ్రాదుర్భావము పరార్థబద్ధకటులకుఁ.

అందుచే నీ నిర్బంధ మెందులకు? అనుగ్రహించి యీ ప్రయత్నము విడువుము.

నాయ__(శంఖ చూడుచు గరమునగ్రహించి) కుమార! శంఖచూడ! చిరకాలమునకు లభించిన నా యీ పరార్థసంపాదన మనోరథమున కు విఘ్నముకలిగింప నర్హుడవు కావు.

శంఖ__ఓ మహాత్మా! సాహసికాగ్రణీ! ఏల వ్యర్థముగా బ్రయాసపడెదవు. ఈ శంఖచూడుడు శంఖధవళ మైనశంఖపాలకులమును మలిన మొన రింపడు. మాయెడ దయజూప నెంచుచో నా కబ్బినయీ విపత్తుచే గలత నొందినమాయమ్మ జీవితము విడువకుండునుపాయ మాలోచింపుము.

నాయ__ ఇప్పు డాలోచింపవలసిన దేమున్నది? ఉపాయ మిదివఱకే చింతింపబడినది. అదియును నీ యధీనమై యున్నది.

శంఖ__అది యెట్టిది?

నాయ__

గీ. నీవు మరణింప నెవ్వఁతె చావఁ గోరు
నీవు జీవింప నెవ్వఁతె జీవ మొందు

నామె బ్రదుకుట నీకోరి కైనయెడల
నాత్మ రక్షించుకొమ్ము నా ప్రాణములను.

ఇదేయుపాయము. వధ్యచిహ్నమర్పింపుము. దానిచే
ననున్నెగప్పుకొని వధ్యశిలనారోహించెదను. నీవును
మీ యమ్మను ముందుంచుకొని యీ ప్రదేశము
నుండి మగిడిపొమ్ము. ఒకవేళ సమీపముననున్న
యీ యాఘాతస్థానమును జూచి యీమె స్త్రీ
స్వభావకాతరత్వముచేఁ బ్రాణములు విడువ
వచ్చును. చచ్చినపాముల యెముకలగూళ్ళేచే
సంకులమైనయీ శ్మశానమును నీవుచూచుటలేదా!

మ. చలతుండాగ్ర విభిన్నసప్పతిత మాం
సగ్రాస గర్ధంబు గ్రీ
ద్దల సంఘంబు నిబద్ధపక్షయుగళో
త్కంపంబులం గూర్చు న
గ్గలమా చీఁకటి స్వేచ్ఛమైఁ దిరుగుచుం
గ్రందించు నుత్పాదిత
జ్వలనజ్వాలములై శివావితతు ల
స్రస్రోతమం దెప్పుడుం

గలయంబొఱు వసావితానమున దు
ర్గంధాక్తమౌ సయ్యెడన్.

శంఖ—చూచుచుండ కేమి?

గీ. అనయ మహిహారమునను శూన్యంబుగాక
చేయు చెంతయుఁ బ్రీతి వినాయకునకు
వనరుహారిసితాస్థికపాల మగుచు
నీ శ్మశానము పోలు నుమేశు మేను.

అందుచే నరుగుము. ఇంక నీ సామోపన్యాసములచే నేమి ప్రయోజనము. గరుడుఁడు వచ్చువేళ యైనది. (తల్లి ముందు మోకాళ్లపైఁగూర్చుండి తలపై దోసిలి యొగ్గి) అమ్మా! నీవుకూడ నిప్పుడు తిరిగిపొమ్ము.

కం. జననీమతల్లి! యే యే
జనులం దెట్లు మనము జనియించెదమో
తనయానురక్త! యా యా
జనులను మా కగుదుగాక జననివి నీవే.

(పాదములపైఁబడును.)

వృద్ధ—(కన్నీళ్లతో) ఏమి! ఇవే నీడి కడసారి పల్కులా? కొడుకా! నిన్ను విడిచి నాకాళ్ళింకొ

చోటికి పోవడంలేదు. అంచేత నేనుకూడా నీతో పాటు మరణిస్తాను.

శంఖ—(లేచి) నేనిచ్చటి కుత్తరమున దగ్గరగా నున్న దక్షిణగోకర్ణేశ్వరునికిఁ బ్రదక్షిణ మాచరించి ప్రభునియోగము నిర్వర్తించెదను. (తల్లితో నిష్క్రమించును)

నాయ—నాకోరిక యీడేరినది. ఇంక సాధించునుపాయ మేమి?

(అంత వస్త్రములతోఁ గంచుకి ప్రవేశించును)

కం—ఇదిగో! రక్తాంశుకయుగళము. మిత్రావసు జననియైనదేవిగారిచేఁ గుమారునికిఁ బంపఁబడినది. అందుచేఁ గుమారుఁడు దీనిని ధరించుఁగాక!

నాయ—(చూచి—సంతోషముతో, తనలో) అదృష్టవశేమునఁ దలవనితలంపుగా లభించిన యీ రక్తాంశుకయుగళముచే నా కోరిక సిద్ధించినది. (పైకి) కంచుకీ! ఇటు తెమ్ము.

(కంచుకి రక్తాంశుకయుగళ మొసంగును)

నాయ—(గ్రహించి, ధరించి తనలో)మలయ వతిశోడి నా వివాహ మిప్పుడు సఫల మైనది. (పైకి) కంచుకీ! వెళ్ళుము. నా వచనముచే దేవి కభివందన మొనరింపుము.

కంచు—కుమారుఁ డాజ్ఞాపించినట్లే. (అని నిష్క్రమించును)

నాయ—

గీ. ప్రాప్తకాలంబునకుఁ బొందఁబడినదియును
గక్తవర్ణంబు నయినవస్త్రయుగ మిద్ది
అధికతర మైనయానంద మావహించుఁ
బరహితాకైకదృష్టినై పరఁగు నాకు.

(దిక్కులుచూచి) ఇప్పుడు ప్రచండ మైనయీ గాలి మలయాచలము నందలి శిలాసమూహములఁ గంపింపఁజేయుచుండుటచే నా పక్షిరాజు సమీపస్థుఁ డైనాఁ డని తలంతురు.

మ. ప్రళయాంభోధరతుల్యపక్షతికదం
బంబభ్రముంగప్పఁ; నీ

ర్జలధిప్రాంతము చేర్చు వేగపవముల్
క్ష్మాస్థాపనార్థంబునా;
విలయభ్రాంతి నొనర్చుచుఁ దిగిభముల్
వీక్షింప భీతిఁ హరి
త్తులు పింగంబు లొనర్చు ద్వాదశరవీ
ద్ధుం డీత డంగార్చులఁ.

అందుచే నీ శంఖచూడుఁడు వచ్చునంతలో శీఘ్రముగా నీ వధ్యశిల నారోహించెదను. (అట్లు చేసి కూర్చుండి శిలాస్పర్శ నటించుచు) ఆహా! దీని శీతలత్వము నేమని వర్ణింతును?

గీ. ఇష్టకార్యసిద్ధి నెనయుటకై సమా
శిష్ట మిచటి వధ్యశిలయుఁబోలె
మలయజార్ద్రి యైనమలయవతియుఁగూడ
హాయి నొసఁగఁజాలఁ దనుచుఁ దలఁతు.

మలయవతియే యన నేల?

గీ. శైశవంబున జనని యుత్సంగమంచు
గడుముదంబునఁ బన్నుండి పడయ నైతి
నే సుఖం బది నే నిప్పు డెనయుచుంటి
నిలిచి యీ వధ్యపాషాణతలమునందు.

అడుగో! గరుడుఁ డరుదెంచినాఁడు. ఇంక నన్నుఁ
గప్పుకొన సలఁబడెదను. అట్లుచేయును.

(అంతట గరుడుఁడు ప్రవేశించును.)

గరుడుఁడు—

చం. కని శశిబింబమున్ సభయ
కల్పితమండల మైనశేషమూ
ర్తిని స్మరియించి, స్యందన హ
రిత్రసనాన సిసిండు కంపిలం
గను, గన నన్నమోద మెసఁ
గన్, గొనఁ జట్టుప లాయతత్వముం
గొనలఁ జలించునంబుధర
కూటముచేఁ ద్రుటిలోనఁ దీరచం
దనగిరి చేరవచ్చితి ష
ణాధరభక్షణతత్పరుండనై.

నాయ—(సంతోషముతో)

గీ. అన్నదంగంబు నిచ్చి వాతాశనంబు
నిపుడు రక్షించి యార్జింతు నే సుకృతము
నదియ నాకుఁ బరోపకారారమైన
వర్ష్మలాభంబు సిడుఁగాక ప్రతిభవంబు.

గరు—(నాయకునిఁ జూచి)

చం. పరభుజగాననార్థమయి
వధ్యశిలాతలమందు నిల్చి, మ
ద్గురుభయదీర్ఘమాణ మెద
దూసిన నెత్తుట దిగ్ధమయ్యె నా
నరుణపటంబుఁ దాల్చి నహి
నానఁగ వక్షము చీల్చి వజ్రభీ
కర మగునాదుచఁచువునఁ
గ్రక్కున నిప్ప సముద్ధరించెదఁ.

(అని మీఁదఁబడి నాయకుని గ్రహించును)

(నేపథ్యమున దుందుభిధ్వనియుఁ బుష్పవృష్టియు)

గరు—(ఆశ్చర్యముతో) అహో! దుందుభిధ్వ
నియుఁ బుష్పవృష్టియు. (పైకిఁజూచి విని)

గీ. నభమునం దుండి పరిమళనందితాళి
యేలకురియుచు నున్న దీ పూలవాన
స్వర్గమునయందు దుందుభిస్వన మి డేల
మారు మలగంగఁ జేయు దిజ్మండలంబు.

ఔను దెలిసిన దస్మ్మజ్ఞవానిలమునఁ
బారిజాతకుజంబు కంపంబునొందెఁ
బ్రాప్తసంసూరశంక సంవర్తకాభ్ర
చయ మిటులు మంద్రభంగి గర్జనము చేసె.

నాయ—(తనలో) అదృష్టనశమునఁ గృతా
ర్థుఁడ నైతిని.

గరు—(నాయకునఁ గబళించుచు)

క. వాతాశనకులరక్షకుఁ
డీతఁడు గురు వౌచు దోఁచుహేతువుచేతఁ
వే తొలఁగించెడి నఁక నా
కాతతసర్వాశనేచ్ఛ యసి వ్యక్త మగుఁ.

అందుచే నితనిగ్రహించి మలయపర్వతము నెక్కి
యథేష్టముగా భుజించెదను.

(అనిజీమూతవాహనునిగ్రహించి నిష్క్రమించును)

నాగానందము

పంచమాంకము

(అంతటఁ బ్రతీహారుఁడు ప్రవేశించును)

గీ. హితుఁడు నిజమందిరోద్యానగతుఁడై యైన
స్నేహమునఁ బాపమునె శంక చేయుదు రన
నతఁడు దృష్టబహూపద్రవాతిభయద
విపినమధ్యస్థుఁ డైనఁ జెప్పెడి దఁకేమి?

అది నిజమే. జీమూతవాహనుఁడు జలనిధివేలా దర్శనకుతూహలియై యరిగి తడసె నని మహారాజ విశ్వావసువు దుఃఖితుఁడై యున్నాఁడు. ఆయనచే నిట్లాజ్ఞాపింపఁబడితిని. "సునంద! అల్లుఁడు జీమూతవాహనుఁడు సన్నిహిత గరుడప్రతిభయ మైనప్రదేశమున కరిగె నని విని యావృత్తాంతముచేఁ జాల శంకితుఁడ నైతిని. అందుచే నాతఁ డింటికివచ్చెనో లేదో త్వరితముగా నెఱిఁగి రమ్ము" అని. కావున నిప్పు

డచ్చటి కరిగెదను. (పరిక్రమించుచు ముందుచూచి)
ఇదుగో జీమూతవాహనుని తండ్రియు, రాజర్షియు
నై నజీమూతకేతుఁడు సహధర్మచారిణిచేతను, గోడ
లై నరాజపుత్రిక చేతను నుపాస్యమానుఁడై కూర్చు
న్నాఁడు.

తరువోజ—

ఛ్మేమయుగ్మము ఫేనసదృశేము భంగ
సంకలిత మూర్మ్మిచలము ధరించి;
యామరాపగతోడ నన దేవితోడ
నతిపుణ్యతో సుపయసతోఁగూడి;
జీమూతకేతుండు చెలఁగు వారాశి
సిరి కోడువచ్చుసుశ్రీఁ దాల్చి; యతని
సామీప్యమున నున్న సతి మలయవతి
సాగరవేల నాఁ జాల నొప్పారు.

ఇంక సమీపించెదను

(అంతట నాసనస్థుఁడు, పత్నీవధూసమేతుఁడు
నై నజీమూతకేతుఁడు (ప్రవేశించును)

జీమూ—

ఉ. పొందితి యీవనంపుసుఖ
ములో, యశ మెల్లెడఁ బర్వె, రాజ్యముం
బొందుగ నేలినాఁడ; దప
మున్ స్థిరచిత్తత నాచరించితిన్
నందనుఁ డుత్తముం, డనుగు
ణపరిధితాన్వయజాత కోడ లి
చ్చిందుఁ గృతార్థతం గనుట
సిప్పుడు మృత్యు వొకండె చింత్యమా!

ప్రతీ—(తొందరగా సమీపించి) జీమూత వాహనునికి—

జీమూ—(చెవులు మూసికొని) పా ప ము శమించుఁగాక. పాపము శమించుఁగాక!

వృద్ధ—అమంగళం అప్రతిహత మగుగాక.

నాయి—(తనలో) ఈ దుశ్శకునంచేత నా గుండె అదురుతోంది.

జీమూ—భద్రుఁడా! జీమూతవాహనున కేమి?

ప్రతీ—— జీమూతవాహనునివార్త నన్వేషిం చుటకై మహారాజ విశ్వావసువుచే మీ చెంతకుఁ బంపఁబడితిని.

జీమూ——ఏమి? అచ్చట మాపుత్రుఁడు లేడా!

ప్రతీ——లేఁడు.

వృద్ధ——(విషాదముతో) అక్కడ లేనట్లైతే నా కొడుకు కిం కెక్కడికి వెళ్ళిఉంటాడు?

జీమూ——మన ప్రాణయాత్రకై చాలదూర మరిగి యుండవచ్చును.

నాయిక——(విచారముతో – తనలో) ఆర్య పుత్రుడు కనబడకపోవడంచేత నా కిం కేదో అనుమానం కలుగుతోంది.

ప్రతీ——నేను ప్రభువుగారి కేమి చెప్పవల యునో రా జానతిచ్చుఁగాక!

జీమూ—— (ఎడమక న్నదరుట సూచించి) జీమూతవాహనుఁడు తడసినందునఁ బర్యాకుల హృదయుఁడ నైతిని.

గీ. ఏటి కదరెదు వామాక్షి! మాటిమాటి
కిట్లు నాకు ననిష్టమ్ము నెఱుఁగఁజేయ?
హాతవిలోచనమా! అపహాతము నీవు
నచరు టస్మత్సుతుండు సౌఖ్యమున నుండు.

(పైకిఁజూచి) త్రిభువనైకవిలోచనుఁడు, భగవంతుఁడు నైనయీ సహస్రకరుఁడే జీమూతవాహనునకుఁ దప్పక శ్రేయ మాపాదించును. (చూచి సవిస్మయముగా)

మ. కనుగొన్నంతనె లోచనంబులకు దుఃఖం బెంతయో కూర్చుచున్
దనభానుప్రభలంబలె స్రుధిరసం
తానంబు వెల్వార్చుచున్
ఘనదుర్వాతవికంప్యమాన మగున
ట్టుత్రమ్ము భంగిన్ రయం
బున నాకాశతలంబునుండి పడు నా
ముం దిద్ది యేవోకదా!

(అందఱును నాశ్చర్యముతో నిరూపింతురు)

జీమూ— ఏమి! ఇది ఆర్ద్రమాంసముతోఁ గూడినచూడామణి. ఇది యెవ్వరిదై యుండును?

వృద్ధ—(విచారముతో) ఈ చూడామణి మన కొమారుడిదే.

నాయి—(అపవారించి) ఇట్లా పలక్కవద్దు.

ప్రతీ—మహారాజ! పూర్తిగా నెఱుగకుండ యిట్లు దుఃఖితులు కానలదు. ఇచ్చట గరుడునిచే భక్షింపఁబడుచున్న నాగాధిపుల చూడామణులు తన్నఖముఖోత్పాతములై తఱుచుగాఁ బడుచుండును.

జీమూ—దేవి! సునందుఁడు పలికినది యుక్తముగా నున్నది. ఒకప్పు డీ విధముగాఁగూడఁ గావచ్చును.

వృద్ధ—సునంద! ఈపాటి కొకవేళ మా అబ్బాయి అత్తవారింటికే వచ్చి ఉంటాడు. కావున వెళ్ళి త్వరితంగా తెలుసుకొని రా.

ప్రతీ—దేవిగా రాజ్ఞాపించినట్లు. (అని నిష్క్రమించెను)

జీమూ—దేవీ! ఇది నాగచూడామణి యైయుండునా?

(అంతట గర్భవస్త్రాచ్ఛాదితుఁ డైనశంఖ
చూడుఁడు ప్రవేశించును)

శంఖ—కష్టము. అతికష్టము. సర్వనిధములు
దైవములచే వంచితుఁడ నైతిని.

మ. ఘనవేగంబున సబ్ధితీరగతగో
కర్ణేశ్వరస్వామిఁ
వినతుల్ చేసి భుజంగపథ్యధరణి
న్నేఁజేగఁగా వచ్చితిఁ
వినతానందనుఁ డింతలో నెగసెనా
విద్యాధరేంద్రున్నఖా
గ్రనికృత్తక్షితివక్షుఁ గైకొనుచు నా
కాశాధ్వమం దక్కటా!

(ఏడ్చుచు) హా మహాసత్త్వ! హాపరమకారుణిక! హా
నిష్కారణ బాంధవ! హా పరదుఃఖ దుఃఖిత!
హా విపద్వార్ధిపతితజనోద్ధరణ తరణీ! హా పరో
కారతృణీకృతదత్తదేహ! ఎక్కడి కేగితివి? నాకుఁ
బ్రత్యుత్తర మిమ్ము. (తన్నుద్దేశించి) మందభాగ్యుఁ
డను. హతుఁడ నైతిని. ఓ శంఖచూడహంతకుఁడా
నీవు చేసిన దేమి?

ఉ. నాగుల రక్షసేసి యొక
నాఁడును గీర్తి గడింప నైతి, నా
భోగివరేణ్యునాజ్ఞ నతి
పూజ్యముఁ బాలన చేయ నైతి, మై
త్యాగముచేసి కాచె నొకఁ
డన్యుఁడు న న్నతిశోచ్య నిస్సిగో!
యీగతి వానిచేత నివు
డెంతయు వంచితుఁ డైతి నక్కటా!

ఇట్టి నే నింక క్షణకాలమైన జీవించి నన్నుఁ బరి
హాసపాత్రు నొనరించుకొనను. అందుచే నీకక్ష
ధార ననుసరించి పోవుటకు యత్నించెదను.
(నేలపై దృష్టి నిగిడించుచుఁ బరిక్రమించి)

సీ. తొలుత నుత్పీడమ్మువలనఁ బెద్దయు, వెన్క-
విరళపాతస్థూల బిందుకమ్మ్ము
పాషాణములయందుఁ బడి విశీర్ణ మ్మొనుఁ
దనుకణాకారమ్మ్ము తాల్చినటియు
ఘమతలంబులఁ గీటసంకీర మును ధాత్రి
పీఠంబునం దనవేక్ష్యమాణ

మటవీమహోక్ష్వరుహాగ్ర భాగములందు
స్థానసీలాకార మందినదియు
నైకనంబడుచున్న యీ యస్రధార
ననుసరించుచు నధికనైపుణముతోడ
బతగకులసార్వభౌముఁడౌ వైనతేయు
నరయ వాంఛించు చున్నయే నరుగువాఁడ.

వృద్ధ—(భయముతో) మహారాజా! ఈత డెవరో ఏడుపుమొగంతో ఇటే వేగంగా వస్తూ నాగుండె కలగుండు పగుస్తున్నాడు. అందుచే ఈత డెవరో తెలుసుకోండి.

జీమూ—దేవి చెప్పినట్లే!

శంఖ—హా! త్రిజగదేకచూడామణీ! హా! పరార్థదత్తదేహా! నేను ని న్నెక్కడఁ గాంతును? వంచితుఁడ నైతిని. వంచితుఁడ నైతిని. (బిగ్గరగా నేడ్చును)

జీమూ—(విని సంతోషముతో) దేవీ! విచారము విడువుము. ఈచూడామణి తప్పక యితనిదే.

మాంసలోభముచే నేదే నొకపక్షితలనుండి పెటికి
తీసికొనిపోవుచుండఁగా నిచ్చటఁ బడియుండును.

వృద్ధ—(సంతోషముతో మలయవతినిగౌఁగిలించుకొని) సౌభాగ్యవతీ! ధీరురాలవు కమ్ము. ఇటువంటి ఆకృతి యెప్పుడూ వైధవ్యదుఃఖాన్ననుభవించదు.

నాయి—(సంతోషముతో) తల్లీ! మీ ఆశీర్వాదప్రభావంచేత. (అని పాదములపైఁబడును)

జీమూ—(శంఖచూడుని సమీపించి) వత్స! నీచూడామణి యపహరింపఁబడినదా యేమి?

శంఖ—ఆర్యా! నాయొకఁనిదేకాదు, ముల్లోకములదియును.

జీమూ—ఎట్లు?

శంఖ—దుఃఖాతిభారముచే బాష్పోపరుద్ధకంఠుఁడనై చెప్పఁజాల కున్నాను.

జీమూ—

గీ. అనుఁగుఁబు త్త్రిక! దుస్సహం బైనదీదు
వంత యిప్పుడు నాకుఁ జెప్పంగదయ్య

దాన నాయందు సంక్రాంత మైనదగుచు
నీకు నయ్యది సహ్యమై నిలువఁగలదు.

శంఖ—వినుఁడు నేను శంఖచూడుఁడను పేరుగల నాగుడను. వంతువరుసను వాసుకిచే గరుడుని కాహారముగాఁ బంపఁబడితిని. విస్తరించి చెప్పుటవలనఁ బ్రయోజన మేమి? ఒకవేళ ఈ రుధిరధారాపద్ధతి భూళిచే నాచ్ఛాదితమై దుర్ల క్ష్యము కావచ్చును. అందుచే సుక్షేపముగాఁ జెప్పెదను.

క. కరుణాపూరితహృదయాం
తరుఁడొకవిద్యాధరుండు తనదేహంబున్
గరుడునకుం బ్రతిగాధీ
శ్వరునకు సర్పించి నాదుప్రాణము సల్పెన్.

జీమూ—జీమూతవాహానునికంటె నన్యుఁ డెవ్వఁడిట్లు పరార్థవ్యసని కాఁజాలను? వత్సా! స్ఫుటముగాఁ జెప్ప రాదా నీపుత్త్రుఁ డైనజీమూత వాహానుఁడే యని. అయ్యో! దురదృష్టవంతుఁడను, హతుఁడ నైతిని.

వృద్ధ—అయ్యో! పుత్రకా! నిపేనా యిట్లో నరించినది?

నాయి—అయ్యో! నాకుఁగలిగినదుశ్శకునము సత్య మైనది.

(అందఱును మోహము నొందుదురు).

శంఖ—(కన్నీళ్ళతో) అహో! వీ రా మహాసత్త్వుని తల్లిదండ్రు లైయుందురు. అప్రియవాదినైన నాచే నట్టి యవస్థపొందిపఁబడినారు. ఔను. విషధరవదనమునుండి విషముతప్ప మఱి యేది వెల్వడును? అక్కటా! ప్రాణప్రదుఁ డైనజీమూతవాహనునికి శంఖచూడునిచేఁ దగినప్రత్యుపకారము చేయఁబడినది? ఇప్పుడే నాప్రాణములను వీడుదునా? కాదు. వీరి నిరువురిని సమాశ్వాసింతును. తండ్రీ! ఊఁఅడిల్లుము. తల్లీ! ఊఁఅడిల్లుము.

(ఇరువురు నూఁఅడిల్లుదురు)

వృద్ధ—(మలయవతి నుద్దేశించి) అమ్మాయీ లే. ఏడ్వకు. మేనుమాత్రం జీమూతవాహనుడు లేకుండా జీవింతుమా? కావున కొంచె మూఁఅడిల్లు.

సాయి—(ఊహించి) ఆర్యపుత్ర! నే నింక నెక్కడ చూస్తాను?

జీమూ—హా! వత్సా!

గీ. విదితగురుజనశుశ్రూష! ప్రియతనూజ!
మామకీనపదంబుల మౌళిమణిని
విడిచి లోకాంతరమునకు వెడలికూడ
వినయ పరిపాటి నొక్కింత విడువ వైతి.

(చూడామణిని గ్రహించి) హా! వత్స! ఇంతమాత్రమే చూడఁదగినవాఁడ వైతివేమి? (హృదయమునను౦చి) హా! హా!

చ. అనవరతమ్ము భక్తి భర
యం దతిదూరముగాఁగ నోఁదలన్
వినమితముం భూనర్చి కడు
వేడుక నా చరణద్వయానకుం
బ్రణతులు సేయు నీదు తల
మాసిక మియ్యది కోమలంబె యై
నను నెద గాటమౌనికష
ణంబులఁ గోసెడి నెందుచేతనో.

వృద్ధ—అయ్యో! కొడుకా! జీమూతవాహన! పసీకు గురుజనశుశ్రూష తక్క ఇతరసుఖం రుచిం పదో అట్టి నీ విప్పుడెట్లా తండ్రిగారిని విడిచి స్వర్గ సౌఖ్యం అనుభవించడానికి వెళ్ళినావు?

జీమూ—(కన్నీళ్ళతో) దేవీ! ఎందుకిట్లు పల్లె దవు? మనముమాత్రము జీమూతవాహనుఁడు లేకుండ జీవింతుమా?

నాయి—(పాదాలపైఁబడి – దోసిలి యొగ్గి) తాతా! ఆర్యపుత్రుని అంగాభరణ మైనఈచూడా రత్నం నాకిమ్ము. దాన్ని గుండెమీద పెట్టుకుని అగ్నిలో ప్రవేశించి నాసంతాపదుఃఖాన్ని పోగొట్టు కుంటాను.

జీమూ—సతీవ్రతా! ఎందుకుఁ గలఁత నొందె దవు? మా కందఱికిని నదే నిశ్చయము.

వృద్ధ—ఇంక దేనికోసం వేచిఉండడం.

జీమూ—దేవీ! దేనికొఱకును గాదు. ఆహి తాగ్నియైనవాని కన్య మైనయగ్నిచే సంస్కా రము విహితము కాదు. అందుచే నగ్నిగృహము

నుండి యగ్నిహోత్రమును దెచ్చి దాసచే నన్ను సంస్కరించుకొందును.

శంఖ—(తనలో) కష్టము! పాపుడ నైనా యొక్కని నిమిత్తమై యీ విద్యాధరకుల మంతయు నుత్సన్నమగుచున్నది. ఇట్లగుగాక (ప్రకాశముగా) తాత! సశ్చేయము తెలియకుండ నిట్లు సాహసమను షించుట యుక్తముకాదు. విధివిలసితములు విచిత్రములుగా నుండును. ఒకవేళ ఈతడు నాగుడు కాదని యెఱింగి వైనతేయుడు బ్రతికియుండగనే జీమూతవాహనుని విడిచివేయనచ్చును. అందుచే నీవు కథారచేతనే గరుడు ననుసరింతము.

వృద్ధ—సర్వవిధాలా దేవతల అనుగ్రహంచేత బ్రతికుండగానే కొమారుణ్ణి చూస్తాను.

నాయి—(తనలో) దురదృష్టవంతురాలనైన నాకిది దుర్లభం కదా!

జీమూత—వత్స! నీ యీ నాకు యథాగ మగుఁగాక! అట్లైనను అగ్నిహోత్రములతోడనే యనుసరించివచ్చుట మాకు యుక్తముగానుండును.

అందుచే సంతతమైన యాధారము నీ వనుసరిం
ప్పుము. మేమును అగ్నిగృహమునుండి యగ్నుల
గ్రహించి వేగముగా నచ్చెదము. (అని పత్ని
వధూసమేతుఁడై నిష్క్రమించును).

శంఖ—ఇంక నే గరుడు ననుసరించెదను.
(పరిక్రమించి ముందు చూచి)

మత్త. గిరిశిలల్ రుధిరార్ద్రించు వి
కృష్టి దొన్నెలఁ జేయుచుఁ
దరివనంబుల స్వాక్షి వహ్నిక
నచ్చిఖానళి నేర్చుచున్
ధరణిసక్తకఠోరవజ్ర విధా
నఖంబుల నాడుచున్
గరుడుఁ డల్లదె చందనాద్రికొనం
గనంబడు దవ్వులన్

(అంతట నాయకుఁడు ముందుపడి యుండఁగా నాస
న్నుఁడై గరుడుఁడు ప్రవేశించును.)

గరుడుఁడు—(తనలో) పుట్టుదొట్టి భుజంగ
పతుల భక్షించు చున్ననాచే నిట్టి యాశ్చర్య

మెన్నఁడును జూడఁబడియుండలేదు. ఏలయన నీ మహాసత్త్వుఁడు కేవలము వ్యళనొందకపోవుటయే కాక ప్రహర్షము నొందినవాసివలెఁ గానఁబడు చున్నాఁడు. ఔ నట్లే.

ఉ. గ్లానవహింపఁ డెంత రుధి
రంబును బీల్చిన ధీరతన్ బ్రస
న్నాననుఁ డౌను బ్రీతిఁ బల
లాహరణో త్తరుజ వహించియున్
గానఁగ నౌన లుప్తమగు
గాత్రములం బులుకల్ స్ఫుటంబులై
యే నపకారినైన నఁ గను
నీతఁడు న న్నుపకారిసిం బలెఁ.

ఈతని యీ ధైర్యవృత్తిచే నా కాత్ర మతిశయించి నది. ఇట్లగుఁగాక! ఈతని నే నింక భక్షింపను. ఈతఁ డెవ్వరో యడిగెదను. (అని తినుటమాసి యెదుట నిల్చును.)

నాయ—

గీ. రక్తము స్రవించుచుండె సిరాముఖములఁ
గల దిపుఁడుకూడ మాంస మంగమ్మునందు

నగపడదు తృప్తి నీకు మహానుభావ!
గరుడ! మానితి వేల భక్షణము సేయ.

గరుడు—(తనలో) ఆశ్చర్య మాశ్చర్యము!
నీవు యీతఁ డీ యవస్థయందును నూర్జితముగానే
పలుకుచున్నాఁడు. (పైకి) అహా మహాసత్త్వ!

గీ. నీదు హృదయంబునుండి శోణితముమాత్ర
మేను జంచువుతో నాహరించియుంటి
నిట్టి ధైర్యమ్ము పెంపుచే నీవొ నాదు
హృదయమంతయుఁగూడ హరించినావు.
అంచుచే నీ వెవ్వరవో వినఁగోరుచున్నాను.

నాయ— ఈవిధముగా క్షుధాతుఁడవైన నీవు శ్రవణయోగ్యుఁడవు కావు. అందుచే నా మాంసరక్తములచేఁ దృప్తిని బొందుము.

శంఖ— (తొందరగా సమీపించి) తార్క్ష్యా! తార్క్ష్య! సాహసమనుషింపఁదగినదికాదు. ఈతఁడు నాగుఁడు కాఁడు. ఈతని వీడి నన్ను భక్షింపుము. నీ కాహారార్థమై వాసుకిచేఁ బంపఁబడినవాఁడను నేను. (అని తొమ్మ్రొ నర్పించుచు)

నాయ—(శంఖచూడినిఁ జూచుచుఁ దనలో) శంఖచూడుఁడు నచ్చుటచే నామనోరథము సఫలీకృత మగునా యేమి?

గరుడు—(ఇరువురినిఁ జూచి) మీ యుభయులకును వధ్యచిహ్నము గలదు. ఎవరు నాగుఁడో తెలిసికొన లేకున్నాను.

శంఖ—ఇట్టిభ్రాంతి కెక్కడ నవకాశము లేదు గదా!

చం. ఉరమున స్వస్తికాంక మది
యుండఁగ నీమెయి నేదికంచుకం
బరయవె మాటలాడునపు
డైనను మద్రసనాద్వయంబు పై
నగళపుచ్ఛమవహ్నితతిఁ
గందఁగ రత్నరుచుల్ విచారవ్యా
కరణసమీరణాతివిత
తంబును జూడవె యీ ఫణాత్రయిఁ.

గరు—(శంఖచూడుని పడగలు చూచి నాయకు నారయుచు) నాచేఁ జంపబడిన యీతఁడెవ్వరో కదా!

శంఖ— విద్యాధరవంశతిలకుఁ డైనజీమూత వాహనుఁడు. అకారుణికుఁడ వైనసీచే నిది యేఁట్లు చేయఁబడినది.

గరు—(తనలో) అయ్యో! ఈతఁడు విద్యాధరకుమారుఁ డైన యీ జీమూతవాహనుఁడా?

మ. మలయాగ్రంబుల మందరాద్రివరులన్
మాహేంద్రీభూధ్రంబునన్
జలికొండం గనకాద్రి వెండిమలపా
షాణంబులందున్ హరి
ద్వ్యలసత్కుంజములందుఁ బెక్కు-తడవల్
వింతుంగదా వీని ని
ర్మలమాకీర్తి చకోరవాళ గిరిఖే
లచ్చారణుల్ పాడఁగన్,

సర్వవిధముల మహాపాపపంకమున నిమగ్నుఁడ నైతిని.

నాయ—నాగరాజా! ఏల యిట్లుద్విగ్నుఁడ వైతివి?

శ్రీ. ఆత్మదేహముచే వినతాత్మజాతు
నుండి నామేను కాపాడుచున్ననీకు
నకట పాతాళతలమునయందునుండి
తలమునకు నన్నుద్రోయుట ధర్మమగునె.

గరు—. ఆహా! ఏమి! దయార్ద్రచిత్తుడైన యీ మహాత్మునిచే మద్భాగ్యసగోచరపతితుడైన యీ నాగుని ప్రాణములు రక్షించుటకై స్వదేహ మాహారముగా గల్పింపబడినది. కావున నాచే మిక్కిలి యకార్యము చేయబడినది. వేయేల? సాక్షాద్బోధిసత్త్వునే నేను జంపియుంటిని. అందుచే నీమహాపాతకమున కగ్నిప్రవేశముకంటె వేఱొండు ప్రాయశ్చిత్తము కానిపించుటలేదు. నే నెక్కడ నుండి యగ్నిని సంపాదింతును? (ముందుచూచి) అదిగో! ఎవరో యగ్నిని గ్రహించి యిటే వచ్చు చున్నారు. అందుచే వారికై వేచి యుండెదను.

శంఖ—కుమార! నీ తల్లిదండ్రు లరుదెంచి నారు.

నాయ—(సంభ్రమముతో) శంఖచూడ! నా చెంతకువచ్చి యుత్తరీయముచే నాచ్ఛాదిత శరీరుని

గావించి నన్నుఁబట్టుకొనుము. లేనిచో నిట్టి యవ
స్థలో నున్ననన్నుఁజూచి తల్లిదండ్రు లొకవేళ
ప్రాణములను విడువనచ్చును.

(శంఖచూడుఁడు ప్రక్కఁబడియున్న యుత్త
రీయమును గ్రహించి యట్లు చేయును_అంతఁ బత్నీ
వధూసమేతుఁడై నజీమూతకేతుఁడు ప్రవేశించును)

జీమూ—(కన్నీళ్ళతో) హాపుత్ర! జీమూత
వాహన!

మ. పగుఁ డాత్మీయుఁడు నన్నఁగించుంబు కృపణం
బాటిల్లఁ దా నిక్కఁమొ
క్కఁరుఁ డాపల్మార? రత్నాలన్తలఁపు క
లన్ లేదు నీకేటి, కీ
యురగున్ దాగ్నినిఁ ండి ప్రోచుటకు నై
నుజ్ఝించు నీ చేత యా
పటియెంగాదె పితృప్రియాత్మమయ మీ
యావత్కులంబుం గటా!

వృద్ధ—(మలయవతి నుద్దేశించి) అమ్మాయీ!
క్షణ మాగు. ఎడతెఱపిలేకుండా కారే నీ కన్నీళ్ళచే
అగ్ని ఆరిపోతుంది. అంచేత ఏడ్వకు.

(అందఱును బరిక్రమింతురు)

జీమూ—హా! పుత్ర! జీమూతవాహన!

గరు—(విని) అహా! ఈతఁడెవరు? హా పుత్రి! జీమూతవాహనా యని పల్కుచున్నాఁడు. అందుచే నీతఁడితనితండ్రి యని సువ్యక్త మగుచున్నది. ఇంక నీతనియగ్నిచే నేమి ప్రయోజనము. పుత్రునిఁ జంపినకతనఁ గలుసిగుచే నీతనిముఖము చూడఁ జాలకున్నాను. నేనగ్నికొఱకై కలతనొందనేల? సముద్రతీరమునండేకదా యున్నాను. అందుచే సిపుడు.

శా. జ్వాలాభంగములన్ జగత్త్రయజిఘ
త్సాకాలజిహ్వాగ్ర క
ల్పాలన్ సప్తవిసర్పిహస్తముల సం
ద్రాలక్ష దృణంబుంబలెఁ
గ్రోలంజాలి మదీయపక్షజమరు
త్ప్రోచ్చాలితం బాట లో
కాళీగ్రాసిలయాగ్నిభీద మగు నీ
యాకార్యాగ్నిలోఁ ద్రెళ్లెదన్.

(అని లేవఁగోరును)

నాయ — భో విహగరాజా! ఈప్రయత్న మింకఁజాలును. ఈ పాపమున కది ప్రతీకారము కాదు.

గరు — (మోఁకాళ్ళపైఁ గూర్చుండి కృతాంజలియై) మహాత్మా! అయిన నింకేదియో చెప్పుము.

నాయ — ఒక్కక్షణ మాగుము. ఇంతలో వచ్చిననాతల్లిదండ్రులను నమస్కరించెదను.

గరు — అట్లే యొనరింపుము.

జీమూ — (చూచి సంతోషముతో) దేవీ! అదృష్టముచే వర్ధిల్లుచున్నావు. మనకుమారుఁడు జీమూతవాహనుఁడు కేవలము ప్రాణములతో నుండుటయేకాక శిష్యునివలె కృతాంజలియైన గరుడునిచే నుపాస్యమానుఁడై కనవచ్చుచున్నాఁడు.

వృద్ధ — (హర్షముతో) మహారాజా! కృతార్థురాలనయ్యాను. అక్షతదేహుఁడైనకుమారుడి ముఖం చూస్తాను

వాయి—నిజంగా ఆర్యపుత్రుణ్ణి చూస్తూ ఉన్నా అతిప్రియ మైనకారణంచేత నాహృదయం విశ్వసించకుండా ఉన్నది.

(నాయకుడు లేవఁగోరుచుఁ బతితో త్తరీయుఁడై మూర్ఛిల్లును)

శంఖ—కుమార! ఊఁఁఁడిల్లు మూఁఁడిల్లును.

జీమూ—హా వత్స! నన్నుఁ జూచియును బరిత్యజించి చనినాఁడ వేమి?

వృద్ధ—హా కొడుకా! ఏమి? మాటచేతనై నా నన్ను సంభావించ వైతివి?

వాయి—హా! ఆర్యపుత్ర! గుహుజనంకూడా నిచే ఉపేక్షింపబడ్డదికదా!

(అందఱును మోహము నొందుదురు)

శంఖ—ఓరీ, శంఖచూఁడహంతకా! పరాత్మ రక్షితజీవితా! ఇట్లు క్షణక్షణమును మరణాతిగమైన దుఃఖమనుభవించుటకంటె గర్భస్థితుఁడవై యుండఁగనే యేల మరణింపవైతివిరా?

గరుడుఁడు—ఇదంతయు నృశంసుఁడనైన నా అవిమృశ్యకారితయొక్క- విజృంభణము. అందుచే నట్లొనరించెదను. (ఈకొక్క-లతో విసరును) మహాత్మా! మూఁడిల్లు మూఁడిల్లుము.

నాయ—శంఖచూడ! పితరులనూఁడింపుము.

శంఖ—తాత! మూఁడిల్లుము. తల్లీ! మూఁడిల్లుము. జీమూతవాహనుఁడు మూఁటగాంచినాఁడు. మీరు చూచుటలేదా? మి మ్మూఁడించుటకొఱకే లేచి కూర్చున్నాఁడు.

(ఇరువురు మూఁడిల్లునురు)

వృద్ధ—కొడుకా! మేము చూస్తూఁడుండగానే కృతాంతహతకుడిచే అపహరింపబడుతున్నా వేమి?

జీమూ—దేవీ! ఇట్లమంగళము పలుకకుము. ఆయుష్మంతుఁడు ప్రాణములతోనే యున్నాఁడు.

వృద్ధ— (ముఖము వస్త్రముచేఁగప్పి యేడ్చుచు) అమంగళం ప్రతిహతమగాక! ఇంక ఏడ్వను. (మలయవతి నుద్దేశించి) అమ్మాయీ!

ఊటఁబడిల్లు మూటఁబడిల్లుము. లేలెమ్మి! అవకాశ మున్నంతదాకా నీ భర్తముఖం చూస్తూ ఉండడం మేలు.

నాయి:—(ఊటఁబడిల్లి) హా! ఆర్యపుత్ర!

వృద్ధ—(మలయవతిముఖము చేతితోఁదుడిచి) సౌభాగ్యవతివికా. విఘ్నం ప్రతిహత మైంది.

జీమూత—(కన్నీళ్ళతో తనలో)

చ. ఇతరము లైనయంగకము
లెల్ల విలుప్తములౌట నన్యమా
గతి యెది లేమినో యనఁగ
గంఠగతత్వము చెందుప్రాణముల్
చ్యుతిము లొనర్చు నాత్మజునిఁ
జూచియు నే శతధా విఖండిత
స్థితిఁ గొనకుందునెం తఘము
చేసినపాతకి నౌదునో కదా!

నాయి—ఈలాంటి స్థితిలో ఉన్న ఆర్యపుత్రుణ్ణి చూస్తూకూడా జీవితం విడవకుండా ఉన్న నే నెంత దుఃఖభాగినినో కదా!

వృద్ధ— (నాయకునంగములు స్పృశించి గరుడు నుద్దేశించి) ఓరీ నృశంసుడా! నగలకికూడా కాంతి కలిగించే మా కుమారుడిశరీరా న్నీలాంటి స్థితి కేలా తేగలిగావో చెప్పు.

నాయ— అమ్మా! అట్లనకుము. ఈతఁ డేమిచేసెను? ఇది మున్నుకూడ నిట్టిదే? పరమార్థము పరికింపుము.

క. ఎముకల మేదోఽస్రజ్జాం
సములను మజ్జాది గూడి చర్మావృతమై
యమితజుగుప్సాకరమూ
పము గలదేహమున నెట్టి ప్రభ దైవారున్.

గరు—మహాత్మా! నన్ను నరకానలజ్వాలా వలీఢునివలెఁ దలంచుచు దుఃఖము ననుభవించుచున్నాను. అందుచే నీ దుఃఖమునుండి యెట్లు ముక్తుడ నౌదునో నా కుపదేశింపుము.

నాయ—తండ్రిగారు నా కనుమతి యిత్తురు గాక. ఈతని పాపమునకుఁ బ్రాయశ్చిత్తము నుపదేశింతును.

జీమూ—వత్సా! అట్లొనరింపుము.

నాయ—నైనతేయా! వినుము.

గరు—(మోకాళ్ళపై గూర్చుండి శిరమున నంజలి బంధించి) ఆజ్ఞాపింపుము.

నాయ—వినుము

ఉ. మానుము ప్రాణిహింస, కొను
మా యనుతాపము ప్రాకృతంబుకై
పూని గడింపు పున్నెమును
భూతసమూహికభీతి కూర్చుచుం,
ప్రాణినథోత్థపాపపరి
పాకము దాన నడంగెడిన్ దటా
కాన నగాధమైనయుద
కంబుల వైచిననుప్పుగ ల్లట్టుక.

గరు—పూజ్యు డాజ్ఞాపించినట్లే.

గీ. నిరయకర మగునజ్ఞానసుద్రయంబు
నుండి నీచేతఁ బ్రబోధితుండ నైతి
నేటినుండియు సగ్వప్రాణిప్రఘాత
కిల్బిషంబును నే నుజ్జగించి వైతు.

ఇప్పుడు,

చం. పులినవిశాలభోగతతి
సొల్పున నొక్కట ద్వీపరూపమై
వలయితగాత్ర మూట నుడి
భ్రాంతి నొకంట జనింపఁజేయు చి
వ్వలిదరినుండి యవ్వలికిఁ
బాఱుచు నొక్కట సేతుతుల్యమై
సలిలసధానమం దురగ
సంఘములీలఁ జరించుఁ గావుతఁ.

మఱియు

సీ. ప్రస్తమ్మునొంట నాచరణావలంబులై
తిఱుగుచుఁ జీఁకటిఁబోలు కురులు తాల్చి
ప్రథమార్కకిరణతామ్రము లొంట సిందూర
మలఁదిన ట్లున్న చెక్కులు ధరించి
సంతతవిహరణశ్రాంతాంగలత లైన
నానందమున రుజ నవగణించి
సహజమాధుర్యశస్తముకనెలుంగుల
కనుగుణశ్రుతుల పెంపావహించి

యిమ్మలయజావనీజవనమ్మునందు
యావనోల్లాసి నాగకన్యకలు సతము
ముదితపరమకృతజ్ఞతాహృదయ లౌచుఁ
బాడుచుందురుగాక తావకయశమ్ము.

నాయ—బాగు! మహాత్మా! బాగు. మే మెంతయు ననుమోదించుచున్నాము. సర్వదా దృఢ సమాధివి కమ్ము (శంఖచూడుని నిర్దేశించి) శంఖ చూడ! నీవు కూడ నింక మాయింటి కరుగుము.

(శంఖచూడుఁడు సిట్టూర్పుపుచ్చి యధోముఖుఁడై యుండును)

నాయ—(శంఖచూడునిఁ జూచుచు) శంఖ చూడ! త్వరగా నరిగి శోకాకులలైన మాయమ్మను గాంచుము.

ఆ. ఘాతమైనతేయచంచుకోటినిపాతి
తాత్మ్రగాగ నిన్ను నాత్మ్ర దలఁచి
నిన్నుఁ గన్నతల్లి నీ దుఃఖమునఁజేసి
నెగులుగుడుచుచుండు నిగ్గువముగ.

వృద్ధ—(కన్నీళ్ళతో) గరుడుని నోటిలో బడ్డ అక్షతాంగుడై ఉన్న కుమారుడిమొఖం చూచే తల్లి సజంగా ధన్యురాలుగదా?

శంఖ—తల్లీ! కుమారుడు స్వస్థుడు కా గల్గుచోల్గు సది సిజమే.

నాయ— (వేదన నటించుచు) పరార్థసంపా దనరసాక్షేపితములై యింతదనుక తెలియఁబడక మర్మచ్ఛేదకములైన వేదన లిప్పుడు నన్ను బాధింప నారంభించినవి. (మరణావస్థను నటించును)

జీమూ—(సంభ్రమముతో) వత్సా వత్సా! ఏమి ఇట్లొనరించుచున్నావు.

వృద్ధ—అయ్యో! ఏమిటి ఈలా పలుక్కతున్నాడు. రక్షించండి. రక్షించండి. ఈ మాకొమారుడు మరణిస్తున్నాడు.

నాయి—ఆర్యపుత్రా! నన్ను విడిచివెళ్ళిడం నీకు తగునా?

నాయ— (అంజలి బంధించి) శంఖచూడ! నా రెండుచేతులను దగ్గఱకుఁ జేర్చుము.

శంఖ—(అట్లుచేయుచు) అయ్యో! కష్టము. లోక మనాథముగాఁ జేయఁబడినది.

నాయ—(కొంచెము కన్నులు తెఱచి తల్లి దండ్రులఁజూచుచు) తల్లీ! తండ్రీ! ఇది నా కడపటి ప్రణామము. ఏలన?

గీ. అంగములయందుఁ జైతన్య మడఁగిపోయె
వినము స్ఖలువర్ణ మావహించోవితతి వీను
కటకటా! ఉన్నయటు లుండి కన్ను మొగిడె
నశమఱిన నాదుననుభ్రులు పాయుఁ దండ్రి!

ఈ ప్రలాపనువలన నేమి ప్రయోజనము?

(అని పడిపోవును)

వృద్ధ—అయ్యో! కొమరకా అయ్యో! వత్సా! హా! గుణజననేత్రుల! ఎక్కడికి పోయావు. నాకు జవాబు చెప్పుము. హా లోచనానంద! హా జీమూత వాహన! నీ దర్శనం నాకు మళ్ళీ ఎట్లా?

జీమూ—హా పుత్ర! జీమూతవాహన! హా నిఖిలజన వత్సల! హా సర్వగుణనిధే! ఎక్కడ

నున్నావు? నాకు త్రోవిమిమ్మ (చేయెత్తి) అయ్యా! కష్టము. కష్టము.

చం. వినయ మిఁకెవ్వరిఁ శరణు
వేఁడు నిరాశ్రేయ మయ్యె ధైర్య మె
వ్వ్యస కగుఁ దాల్మి తాల్పఁగల ప్రజ్ఞ వి
తీర్ణత యేదె సష్టమై
చసయె నిజమ్ము సూన్యతము సాగు
నికం గృప యేడ కార్థమై
తినయసుణీ! భవన్మృతికతంబున
లోకము లెల్ల శూన్యములో.

నాయ—అయ్యా! ఆర్యపుత్రా! నన్ను విడిచిపెట్టి ఎట్లా వెళ్ళిపోతివి? ఓసి నిర్దయహృదయురాలా! వజ్రకఠినాంగీ! మలయవతీ! ప్రాణనాథుడు లేకుండా ఎట్లా యిప్పుడుకూడా జీవిస్తున్నావు?

శంఖ— హా! సర్వ్యోజపరోపకార పరాయణా! ప్రాణములకంటెను ప్రియతరమైన యీ జనమును వీడి యెచ్చటి కరిగెదవు? ఈ శంఖచూడుఁడు తప్పక నన్ననుసరించును.

గరు—అయ్యో! కష్టము! ఈ మహానుభావుడు మరణించినాడు. ఇప్పుడింక నేమిచేయుదును?

వృద్ధ—(కన్నీళ్ళతో పైకిఁజూచి) భగవంతుడా నీలోకపాలకులారా! అమృతం చల్లినా ఈ నా కొడుకు నేలబ్రతికింపరు?

గరు—(సంతోషముతో - తనలో) అమృత సంకీర్తనముచే లెస్సగా స్మృతికి వచ్చినది. ఇంక నపకీర్తి తొలఁగిన దని తలంతును. ఇప్పుడు దేవేంద్రుని వేఁడి తదీయస్పృష్ట మైనయమృతపర్ష ముచేఁ కేవల మొక్క జీమూతనాహానునేఁగాక పూర్వభక్షితులును నస్థిమాత్రశేషులును నైననాగులను గూడ మరల జీవింపఁజేసెదను. వేఁడినను అతఁడొసంగసిచో.

చ. పటుపతనేర్యమాణపవ
పక్షవికంపితవారిదుండనై
చటులదృశార్చిదాహవివ
శీభ్రపతద్విదశారక్రవహ్ని నై

పటపట ముక్కు-నం జదిమి
వజ్రికు బేరయమాయుధంబుల
దిటవున నోర్చి వేల్పుల న
ఏం గురియించెద సోధనర్షమా.

ఇంక వెళ్లెదను. (సాటోపముగా పరిక్రమించి నిష్క్రమింతుఁ డగును.)

జీమూ—వత్స! శంఖచూడ! ఇంకను నేల ప్రతీక్షించెదవు? కట్టెలు సమకూర్చి మా కుమారునికిఁ జితాగ్ని రచింపుము. మేముకూడ నాతని తోడనే యరిగెదము.

వృద్ధ—నాయనా! శంఖచూడ! తొందరగా రచించు. మేము లేకపోతే మీ సోదరుడికి దుఃఖం కలుగుతుంది.

శంఖ—(కన్నీళ్ళతో) గురుజనులు చెప్పి నట్లే చేసెదను. నేను మీకు ముందుగా నరుగు వాఁడనే. (లేచి చితి రచించి) తల్లీ! తండ్రీ! ఈ చితి సిద్ధమైనది.

జీమూ—అయ్యో! కష్టము. కష్టము.

మ. పొలుపారెం దలపాగ శీర్ష ముసయిఁ
భ్రూమధ్యమం దూర్ణయుం
జెలఁగెం గన్నులు తిమ్మిరేకు లనఁ బొ
ల్చెఁ జొమ్మి సింహోరమ
ట్లలరెం జక్రము లొప్పెఁ బాదములయం
దా నైన మద్దుష్కృతా
వళి విద్యాధరచక్రవర్తి పదమున్
భాపింపకే యేగితే?

దేవి! ఇం కేల యేడ్చెదవు? లెమ్ము. చితి నారో హింతము.

(అందఱును లేచుదురు)

నాయి—(దోసిలియొగ్గి పైకిఁజూచుచు) భగవతిగౌరీ! విద్యాధరచక్రవర్తి నీకు భర్త జొతాడని సెలవిస్తివిగదా! ఇప్పు డీ దేమి? దురదృష్టవంతురాల నైనన్నా విషయములో అసత్యవచనవైనావు.

(అంత సంభ్రమముతో గౌరి ప్రవేశించును.)

గౌరి—మహారాజ జీమూతకేతూ! సాహస మనుష్ఠింపకుము.

జీమూ—అహహో! ఏమి? అమోఘుదర్శన యైన గౌరియా?

గౌరి—(మలయవతినుద్దేశించి) వత్సా! నే నెట్లసత్యనచన నగుదును? (నాయకుని సమీపించి కమండలూదకములు చల్లి)

గీ. నైజజీవితత్యాగ మొనర్చి యైన
జగతి కెప్పుడు నుపకృతిసలుపునట్టి
నీయెడ న్నేను జాల సంతృప్తిగొంటి
వత్స! జీమూతవాహనా! బ్రతుకుమయ్యా!

(నాయకుడు లేచును)

జీమూ—(సంతోషముతో) దేవి! అదృష్ట ముచే వర్ధిల్లుచున్నావు. కుమారుడు మరల జీవించినాడు.

వృద్ధ—భగవతిగౌరి అనుగ్రహంచేత.

నాయ—(గౌరినిజూచి బద్ధాంజలియై)అహహో! అమోఘుదర్శనయైన గౌరియా?

క. శరణాగత జనపీడా
హరణ ప్రవణాత్మ! వాంఛితాధికవరదా!

యెఅగెద నీ చరణములకు
వరవిద్యాధర సమాజసందితచరణా.

(అసిగారి పాదములపై బడును)

(అందఱును బైకిఁజూతురు)

జీమూ—అహాహా! ఏమి మేఘములేనివాన!
గారి! యిది యేమి?

గారి—రాజా! జీమూతకేతూ! జీమూత
నాహానుని నస్థిశేషు లైనయీ నాగరాజులను
బరిగి జీవింపఁజేయుటకై పశ్చాత్తాపపూరితుఁడైన
గరుడునిచే దేవలోకమునుండి యీ యమృత
వర్షము కురియింపఁబడినది. (వేలితోఁజూపుచు)
మీరు చూచుటలేదా?

మ. నెఱిమేనుల్ గొని స్పష్టరత్నరుచి
సందీప్తోత్తమాంగంబులఁ
భర్పీయూషరసాభిలాషరసనా
ద్వంద్వంబున న్నాకుచుఁ
ద్వరమై జందనధారుణీధరరుచాం
భఃపూరముల్ నానదే

శరధిం జేరెడి వక్రయానములతో
సర్వాధినాథావళుల్.

(నాయకు నుద్దేశించి) నత్సా! జీమూతవాహన!
నీవు కేవల మొక్క జీవితదానమునకే కాదు
యోగ్యుడవు. ఇది మఱొక ప్రసాదము.

మ. అతిపూతమ్మ్నులు మానసాహృతము
లిచ్ఛాబాధితంబుల్ చల
త్సితపక్షాంసవికంపితాంబుజరజ
స్సిక్తాశ్వావిలాలంబువుల్
మతిసంకల్పజగత్ప్రకుంభవితతీ
మస్తంబుపై జల్లి సి
స్తుతవిద్యాధరసార్వభౌమపద ని
ష్కంజేతు ని ప్పట్టునన్.

మఱియు

గీ. కనకచక్రరత్నమును జతుస్సితదంత
సహిత మైసకరియు, శ్యామహరియు
మలయునతియు నసెడి మహితరత్నము లగ్ర
సరము లగుత కనుమ సార్వభౌమ!

మతీయు సటు చూడుము. శరశ్చంద్రధవళాల
వ్యాజనములు హస్తముల ధరించి మణికాంతి రచి
తేంద్రధనుర్భక్తులును, భక్తినమితపూర్వకాయులు
నై మతంగసూతకాదు లైనవిద్యాధరపతులు
వంగి నమస్కరించుచున్నారు. నీ కింకను నే విధ
మున నుపకరింపఁగలనో చెప్పుము!

నాయ—

సీ. సంరక్షితుండయ్యె శంఖచూడుఁడు వివా
హాధినాథాదిభయంబునుండి
ప్రాక్తాక్ష్యభక్షితపన్నగపరిపృష్ఠ
వితతులు ప్రాప్తజీవితములయ్యె
మృతుఁ డయ్యు మఱల నే బ్రతికినకతమునఁ
బితరులు ప్రాణముల్ విడువ లైరి
సకలవిద్యాధరచక్రవర్తిపదమ్ము
ప్రాప్తించె నీ దయాప్రాభవమున
నీడజాధీశ్వసుండు వినీతుఁ డయ్యె
నంబ! నీ వట్లు మాకుఁ బ్రత్యక్ష మైతి
ఘనదయామూర్తి నిన్నుఁ బ్రార్థనముచేయ
సంతకన్నను బ్రియతరం బేమికలదు?
అయినను ఇట్లనుఁగాక.

వాగానందము

భరతవాక్యము

మ. తతి సంహృష్టశిఖండినృత్యముల క
బ్దశ్రేణి వర్షించుచుక
ధరణిం జేయుత చూఢసంతతహరి
త్సస్యాంశుకన్ వీడి మ
చ్చరమున్ వీతవిపత్కులై సుకృతముల్
సాధించుచుక మానవుల్
నిరతానందము గొందు బొంధవసుహృ
ల్లీలాసహూజంబులన్.

నా గా నం ది ము

ది ద్దు బా ట్లు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
12	4	దాపునున్న	దాపున నున్న
14	11	హాయిగ్గొ	హాయిగొ
15	10	పాడుతున్నారు	పాటపాడుతున్నారు
17		(పద్యము మూడవచరణము యతి చూచుకొనుపది)	
36	10	చివుళ్లను	చివుళ్లను
38	6	ఆధరుడ	ఆధీరుడ
40	7	చందాస్య	చంద్రాస్య
49	9	గురుజనులు	గురుజనుల
59	10	చేటుడను	విటుడు
62	8	అలంకరించును	అలంకరించు
73	10	ప్రియులతో	ప్రియలతో
82	9	పదార్థమునకు	పరార్థమునకు
88	6	తారుడు	తార్క్ష్యుడు
90	1	విట	లీట
90	7	నాయి	నాయ
95	4	నాయి	నాము
101	13	నిర్వాజ	నిర్వ్యాజ

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
102	6 (పంక్తితర్వాత)	—	అందుచేనింక సందేహా మెందులకు. నాకా వధ్య చిహ్న మిమ్ము.
114	14	రాజావతచ్చుగాక	మహారాజాన తిచ్చుగాక
121	8	సుక్షేపముగా	సంక్షేపముగా
121	15	కొజాలను	కొజాలును
124	9	అంగాభరణమైన	అంగాభరణ చిహ్నమైన
126	1	ఆధారము	ఆధారను
128	18	అర్పించుచు	అర్పించును
129	2	కషోకృత	ఓషోకృత
130	17 (పంక్తితర్వాత)	—	శంఖు:— ఏమి యిది యావేగమునకుఁ దగిన సమయము కాదా.
131	8	కల్పింపఁబడినది	కల్పింపఁబడినదా.
139	13	ఉప్పుగల్లటుల్	ఉప్పుగల్లటుల్
140	17	శస్తముకొ	శస్తములొ.
144	11	నాయు	నాము
148	9	బతుకుమయ్య	బ్రతుకుమయ్య

శ్రీ శాస్త్రిగారి గ్రంథములు

[illegible]

[illegible]

[illegible]

క్రీడాభిరామము (పరిష్కృతము)

చాటుపద్య మణిమంజరి

(ద్వితీయభాగము—ప్రథమసంపుటము)

చిన్ననాటి చేష్టలు

తెలుగు మెఱుగులు

ప్రజ్ఞా ప్రభాకరము

ప్రతిమానాటకము

ప్రభాకర ప్రవచనములు

మా [illegible]ాసనము

మధ్యమవ్యాయోగము

మీఁగడతఱకలు

[illegible]

[illegible]

శృంగార శ్రీనాథము

సింహావలోకనము

For Copies Apply to :

V. SANKARASASTRI,

Publisher, MANIMANJARI,

MUKTYALA, Kistna District.

మనసు ఫౌండేషన్

పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	RCHB02G413
పుస్తకం పేరు	[illegible]
తారీఖు	2/1/24
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	163
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	CD,
లేని పేజీలు	NO
తయారు చేసినది	lakshmi
పేజీలు విడదీసినది	lakshmi
స్కాన్ చేసినది	S. Lakshmi
పరీక్ష చేసినది	prathyusha
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	
పరిస్థితి	